Dwaraka

సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Fallow
www.leaderepaper.com
www.facebook.com /leaderramanamurthy/

ఆదివారం • 14 జనవరి 2018 । సంపుటి : 20 సంచిక : 168 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

భూ..పోలీస్



నేరస్తులతో జోడీ కడుతున్న పీఎంపాలెం ఎస్ఐ రాజేష్


- అన్యాయంగా కబ్జా కేసుల బనాయింపు
- బలవంతంగా తెల్ల కాగితంపై సంతకాలు
- సీఐ అండదండలతో నిందితులతో కుమ్మక్కు
- న్యాయం కోసం వచ్చిన వారికే బెదిరింపులు

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

ప్రజలకు రక్షణ కల్పించాల్సిన ఓ ఎస్ఐ వక్రమార్గం పట్టాడు. అన్యాయం, అక్రమం ఒళ్లంతా పూసుకుని నేరస్తులతో సావాసానికి అలవాటు పడ్డాడు. క్రిమినల్ పోలీస్‌గా రూపుదాల్చాడు. న్యాయాన్ని అన్యాయంగా చిత్రీకరించడం, అన్యా యాన్ని న్యాయంగా చూపించడంలో ఆరితేరి పోయాడు. ఏ విషయంలో అయినా అతడు చెప్పినట్టు వినకపోతే కేసులు పెట్టి జైలుకు పంపుతామంటూ బెదిరింపులకు దిగుతున్నాడు. అతడిపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టక పోవడానికి తోడు సర్కిల్ ఇనస్పెక్టర్ అండదండలు ఉండడంతో నింది తులకు కొమ్ము కాస్తున్నాడు. పీఎంపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పని చేస్తున్న చింతపల్లి రాజేష్ వ్యవహార శైలి ఇది. . కబ్జా పేరుతో దళితులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించిన ఎస్ఐ రాజేష్ వారి చేత బలవంతంగా తెల్ల కాగితాలపై సంతకాలు చేయించడం ప్రస్తుతం వివాదాస్పదంగా మారింది. ఈ సంఘటన పోతిన్న మల్లయ్య పాలెం పోలీస్ స్టేషన్‌లో వెలుగుచూసింది. జీవీఎంసీ నాల్గవ వార్డు పరిధిలో గల బోరవానిపాలెం

మిగతా 2లో ▶

జనం బిజీ...రహదారి గజిబిజి



సంక్రాంతి పండుగ నేపథ్యంలో నగర వాసులు షాపింగ్ పనుల్లో ఎంత బిజీగా ఉన్నారో వారు ప్రయాణించే వాహనాలతో రహదారులు కూడా అంతే గజిబిజిగా ఉన్నాయి. వస్త్ర దుకాణాలు ఎక్కువగా ఉండే జగదాంబ రోడ్డు ఇలా వాహనాలతో నిండిపోయాయి.

- న్యూస్‌లీడర్ / విశాఖపట్నం

ఆగలేక.. ముందుకు సాగలేక

టోల్‌ప్లాజా వద్ద వాహనదారుల అవస్తలు

కిలోమీటరు మేర నిలిచిపోతున్న వాహనాలు

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

సంక్రాంతి పండగ సందర్భంగా విశాఖ నగరం నుంచి ప్రజల రాకపోకలు భారీగా సాగుతున్నాయి. పండగను పురస్క రించుకుని వివిధ పనులపై నగరానికి వచ్చే వారు కొందరైతే, సొంతూరికి ఇక్కడి నుంచి బయల్దేరి వెళ్లేవారు మరికొందరు. ఈ తరుణంలోనే జాతీయ రహదారి పొడవునా కార్లు,బస్సులు

మిగతా 2లో ▶



ప్రైవేట్ బస్సులపై కొరడా

విస్తృతంగా తనిఖీలు..కేసుల నమోదు

గాజువాక, న్యూస్‌లీడర్: అనుమతులు లేని వాహానాలపై ఆర్‌టిఓ అధికారులు దాడులు నిర్వహించి పలు వాహానలపై కేసులు నమోదు చేసారు. శనివారం ఉదయం అగనంపూడి టోల్

మిగతా 2లో ▶



ఐపీఎల్ వేలానికి సిద్ధం

ఇప్పటికే 1122 మంది క్రికెటర్ల పేర్లు నమోదు

ఎవరు కొంటారనేదానిపై ఆసక్తి

దిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)-2018 వేలానికి సిద్ధమవుతోంది. ఇందుకోసం క్రిస్‌గేల్, యువరాజ్ సింగ్, జాయ్ రూట్, షేన్ వాట్సన్‌తో పాటు దాదాపు 1122 మంది క్రికెటర్లు తమ పేర్లను రిజిస్టర్ చేసుకున్నారు. ఈ విషయాన్ని శనివారం బీసీసీఐ అధికారికంగా వెల్లడించింది. బెంగళూరు వేదికగా జనవరి 27, 28 తేదీలో ఐపీఎల్ వేలం జరుగుతుంది. ఈ వేలంలో భారత క్రికెటర్లు

మిగతా 2లో ▶



ప్రధాని కార్యాలయం నుంచే అవినీతి

బీజేపీని వ్యతిరేకిస్తే సీబీఐతో దాడులా?: నారాయణ

విజయవాడ: కేంద్ర ప్రభుత్వం అవినీతి రాజకీయాలకు పాల్పడుతోందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ వ్యాఖ్యానించారు. ప్రధాని కార్యాలయం నుంచే ఈ అవినీతి నడుస్తోందని ఆయన అన్నారు. విజయవాడ దాసరి భవన్‌లో శనివారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణతో కలిసి నారాయణ మీడియా సమావేశంలో

మిగతా 2లో ▶



వేధింపుల కేసుకు.. ఊళ్లో సెటిల్‌మెంట్

బుచ్చియ్యపేట మండలం మల్లాంలో ఘటన

న్యూస్‌లీడర్ @ బుచ్చయ్యపేట

ఆ విద్యార్థినికి చదువు తప్ప వేరే ధ్యాస లేదు...ప్రాణంగా భావించే చదువు కోసం రోజుకు పది కిలోమీటర్ల దూరం వెళ్తూ మరీ విద్యాభ్యాసం చేస్తోంది...కానీ ఒక ఆకతాయి కన్ను ఆ విద్యార్థినిపై పడింది. అక్కడ నుంచి వేధింపులు మొదలయ్యాయి. ఇంట్లో వాళ్లకు తెలిసి

మిగతా 2లో ▶



జగమేమాయ!



అన్ని వ్యవస్థలన్నీ ఆర్డర్‌లో పెట్టే న్యాయ వ్యవస్థే ఆర్డర్ తప్పిందని ఆక్రందిస్తున్నారు..!

2లో

[illegible]లో రూ. 8 కోట్లు : ఎంపీ హరిబాబు

సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

విశాఖపట్నం | ఆదివారం 14-1-2018

భూ పోలీస్

(మొదటి పేజీ తరువాయి)

గ్రామానికి చెందిన చెన్న నర్సింగరావు అనే వ్యక్తికి గత ఏడాది డిసెంబర్ 10వ తేదీన రాత్రి 7గంటల సమయంలో పీఎం పాలెం ఎస్ఐ రాజేష్ నుంచి ఫోన్ వచ్చింది. పరదేశిపాలెం సర్వే నెంబరు 73/4డిలో గల డాక్టర్ దువ్వూరి వాసంతి అనే మహిళకు చెందిన భూమిని కబ్జా చేసినట్లుగా ఫిర్యాదు ఉన్నందున స్టేషన్‌కు రావాలని పిలిపించారు. మరుసటి రోజు ఉదయం నర్సింగరావు తన కుటుంబీకులతో కలిసి స్టేషన్‌కు వెళ్లాడు. ఆ సమయంలో ఎస్ఐ రాజేష్ తమతోపాటు కుటుంబ సభ్యులైన బోనెల హరికృష్ణతో బలవంతంగా తెల్లకాగితాలపై సంతకాలు చేయించుకున్నారని నర్సింగరావు చెబుతున్నాడు.

అయితే సీఆర్పీసీ 41(ఎ) ప్రకారం నోటీసులు ఇవ్వడానికి సంతకం తీసుకున్నామని ఎస్ఐ చెప్పారని, తమకు మాత్రం అనుమానాలున్నాయని అంటున్నారు. అలాగే తమను బెదిరించి విడుదల చేసేందుకే సంతకాలు తీసుకున్నామని పోలీసులు చెబుతున్నారని, తాము ఏ తప్పు చేయకుండానే ఎందుకు అరెస్టు చేశారో తేల్చాలని కూడా డిమాండ్ చేస్తున్నారు.

అలాగే డాక్టర్ వాసంతి ఇచ్చిన ఫిర్యాదు కాపీని, ఎఫ్ఐఆర్ జెరాక్సులను ఇమ్మన్నా పోలీసులు ఇవ్వకపోవడంతో సందేహాలు మరింతగా పెరుగుతున్నాయి. ఇకపోతే సర్వే నెంబరు 73/4లో ఉన్న భూమికి సంబంధించి తమకు ఇద్దరు వ్యక్తులతో వివాదం కూడా ఉన్నట్టుగా నర్సింగరావు చెబుతున్నాడు. ఆ ప్రకారం సివిల్ మేటర్‌లో పోలీసులు జోక్యం చేసుకుని సెటిల్‌మెంట్ చేసేందుకే తెల్ల కాగితాలపై సంతకాలు చేయించుకున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పరదేశిపాలెం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 73/4లో గల కొంత భూమికి సంబంధించి నర్సింగరావుకు ఇద్దరు వ్యక్తులతో తగాదాలు ఉన్నట్టుగా తెలుస్తోంది. అతడు చెబుతున్న వివరాల ప్రకారం అతడి తండ్రి గురువులు స్వార్జితమైన భూమి సర్వే నెంబరు 73/4లో 1.37 సెంట్లు భూమి ఉంది. వాళ్ల తల్లి అప్పయ్యమ్మ మృతి అనంతరం ఆమె వారసులైన నర్సింగరావు, వగైరాలు వారసత్వపు హక్కు పొంది ఉన్నారు. ఆయా భూములకు సంబంధించి రెవెన్యూ శాఖ జారీ చేసిన పాస్ పుస్తకాలు కూడా ఉన్నాయి. అడంగల్ కాపీ ఇతరాత్రా డాక్యుమెంట్లు మొత్తం వారి వద్ద ఉన్నాయి.

అయితే వాళ్ల భూమిలో కొంత మంది కబ్జాకు యత్నిస్తున్నారంటూ ఇంజక్షన్ ఆర్డరు కోసం నర్సింగరావు విశాఖపట్నం రెండో అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో దావా వేయగా అతడికి అనుకూలంగా 3/11/2017న తీర్పు వచ్చింది. సంబంధిత తీర్పు కాపీతో కూడిన ఫ్లకార్డులను భూమి వద్ద ఉంచాడు. అయితే ఎవరైతే తన భూమిని కబ్జా చేయాలనుకుంటున్నారని కోర్టును ఆశ్రయించాడో సదరు వ్యక్తులు ఎంవీపీ కాలనీ సెక్టర్-5లో నివాసముంటున్న ఎర్నాగుల భీమారావు, కూర్మన్నపాలెంకు చెందిన బగాది సతీష్ నాయుడులు 23/11/2017న కోర్టు ఆర్డరు ఉన్న బోర్డులను తొలగించదానికి ప్రయత్నిస్తే నర్సింగరావు వగైరాలు అడ్డుకొనగా వాళ్లని కులం పేరుతో దూషించడమే కాకుండా బెదిరించారని నర్సింగరావు దీనిపై అదే రోజు ఫిర్యాదు చేశాడు. అయితే ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసు స్పందన లేకపోగా తిరిగి అతడిపై పోలీసులు కబ్జా కేసు నమోదు చేయడం, బలవంతంగా సంతకాలు తీసుకోవడంతో ఆయన ఉన్నత స్థాయి అధికారులను ఆశ్రయించాడు. ఎస్ఐ రాజేష్ వ్యవహారంపై, భీమారావు, బగాది సతీష్ నాయుడు రిద్దిపోయి తమపై కబ్జాయత్నం చేస్తున్నారని సిటీ పోలీసు కమిషనరు 23/12/2017న ఫిర్యాదు చేశారు. నర్సింగరావు ఇచ్చిన ఫిర్యాదును డీసీపీ ఫకీరప్ప స్వీకరించి ఎస్సీ, ఎస్టీ సెల్ ఏసీపీ మోహనరావుకు దర్యాప్తు చేయవలసి ఆదేశాలు జారీ చేశారు.

ఇదిలా వుండగా..

మళ్లీ జనవరి 8వ తేదీన పీఎంపాలెం సీఐ లక్ష్మణమూర్తి, ఎస్ఐ రాజేష్ భూకబ్జాదారులైన భీమారావు, సతీష్ నాయుడు, రవిలతో పాటు మరికొంతమందితో కలిసి ఆ స్థలం వద్దకు వెళ్లారు, కోర్టు ఆదేశాలు తెలిపే ఫ్లకార్డును సీఐ దగ్గర వుండి తొలగించి తిరిగి అదే స్థలంలో వేరే బోర్డును దగ్గర వుండి పెట్టించడం గమనార్హం. విషయం తెలుసుకున్న నర్సింగరావు ఈ విషయంపై సీఐను అడుగగా, స్వయంగా సీఐ, నర్సింగరావును దూషించడమే కాకుండా అతని న్యాయవాదిని కూడా కించపరిచే విధంగా మాట్లాడారని తెలిసింది. దీనిపై నర్సింగరావుకు చెందిన న్యాయవాది కూడా పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

ఉభయ వాదనలు విన్న కోర్టు...

ఉభయ వాదనలు విన్న కోర్టు గత ఏడాది నవంబర్ 3వ తేదీన కోర్టువారు నర్సింగరావుకు అనుకూలంగా ఇచ్చిన స్టేటస్‌కో ఆర్డర్‌ను ధృవపరుస్తూ ఈ నెల 2వ తేదీన ఆదేశాలు కూడా జారీ చేశారు. ఈ కేసుకు సంబంధించిన ఫైనల్ హియరింగ్ వచ్చే వరకు స్టేటస్‌కో ఉత్తర్వులే కొనసాగాలని కోర్టు ఆదేశాలు జారీ చేశారు. సాధారణంగా అప్రయోజనం అనుకునే భూ తగాదా కేసులను పోలీసులు కనీసం మెట్లు దాకాకూడా రానివ్వరు. ఎవరైనా భూముల గురించి కొట్టుకుని స్టేషన్‌కు వెళ్లినా సివిల్ కేసు గనుక కోర్టులో తేల్చుకోమని పంపేస్తుంటారు. మరి ఈ కేసులో ఎస్ఐ రాజేష్ ఎందుకు అత్యుత్సాహం చూపిందారనేదానిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ కేసు విషయంలో పోలీసు ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

ప్రస్తుత పరిస్థితి ఇది..


పీఎంపాలెం సీఐ, ఎస్ఐ అండదండలతో భీమారావు, సతీష్ నాయుడు, రవి కలిసి భయాందోళనకు గురి చేస్తున్నారని, ఆ స్థలంలో టెంటులు వేసి కోర్టు ఆదేశాలుయ ధిక్కరించే చర్యలు చేపడుతున్నట్టు తెలిసింది. అంతే కాకుండా కోర్టు ఆదేశాలు వున్న ఆ స్థలంలో నిర్మాణాలు చేపట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. అంతే కాకుండా తామంతా సిఐ మనుషులమని, సీఐ చెబితేనే స్థలం నుంచి వెళ్తామంటూ వారు చెప్పటం విశేషం. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసే హక్కు లేకున్నా పోలీసులు బాధితులను భయాభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పోలీసు బాస్ పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అసలు చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే పోకిరీ వేశాలు వేస్తుండడంతో తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భూ తగాదాలపై ఎందుకంత శ్రద్ధ..

భూ తగాదాల విషయంలో పోలీసులు ఎందుకంత శ్రద్ధ చూపిస్తున్నారో అర్థం కావడం లేదు. తమ పరిధిలోని అంశం కాకపోయినా స్థల వివాదాలను స్టేషన్లో పరిష్కరిస్తున్నారు. అవసరమైతే వివాదాస్పద స్థలంలో నిల్చుని మరీ సెటిల్‌మెంట్‌లు చేస్తున్నారు. అసలు ఈ విషయం నగర పోలీసు కమిషనర్ యోగానంద్ దృష్టికి వెళ్తోందో లేదో అర్థం కావడం లేదు. కిలాడీ పోలీసుల ఆటకట్టించే విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్న సీపీ భూ తగాదాలపై ఎందుకు స్పందించడం లేదనేదానిపై అంతా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా పోలీసులు చేస్తున్న ల్యాండ్ సెటిల్‌మెంట్లపై దృష్టి సారించి సామాన్యులకు అన్యాయం జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై ఆరోపణలు తగవు

ఎస్‌పీపీ రాష్ట్ర అధ్యక్షుడు, కర్రి ఆదిబాబు



దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు న్యాయమూర్తి దీపక్ మిశ్రాపై, సుప్రీం కోర్టు న్యాయమూర్తులు చలిమేశ్వర్‌రావులు చేసిన ఆరోపణలు తగదని సామాన్యప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కర్రిఆదిబాబు తెలియజేశారు. అశీల్‌మెట్ట కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోపణలు చేసిన నలుగురు న్యాయమూర్తులు కోర్టు ధిక్కరణ పరిధిలోకి వస్తారని అన్నారు. న్యాయమూర్తులు చేసిన ఆరోపణలపై ప్రధాన న్యాయమూర్తి సుమోటంగా కేసును నమోదు చేసి విచారణ జరిపించాలని కోరారు. దీనివలన సామాన్యప్రజలకు కోర్టులపై నమ్మకం కలుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఏటీఎంలలో రూ. 8కోట్లు

: ఎంపి హరిబాబు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: పండగ నేపథ్యంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆదివారం నగరంలో గల ఏటీఎంలలో మొత్తం 8కోట్ల రూపాయల నగదును అందుబాటులో ఉంచుతారని ఎంపీ కంభంపాటి హరిబాబు తెలిపారు. ఈ మేరకు ఆయన రిజర్వు బ్యాంకు జిల్లా స్థాయి అధికారి ఉదయకుమార్‌తో మాట్లాడారు.గత రెండు రోజుల నుంచి ఏటీఎంలలో నగదు అవసరమైన మేరకు అందుబాటులో లేక ప్రజలు పడుతున్న ఇక్కట్లను ఆయన ఆర్‌బీఐ అధికారికి వివరించారు. తక్షణ చర్యలను కోరిన నేపథ్యంలో ఆదివారం ఒక్క రోజే 8కోట్ల రూపాయలు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లుచేస్తున్నట్టు తెలిపారు.

ఐపీఎల్ వేలానికి సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

గౌతమ్ గంభీర్, అశ్విన్, అజింక్య రహానే, స్పిన్ మాంత్రికుడు కుల్దీప్ యాదవ్, ఓపెనర్లు కేఎల్ రాహుల్, ఎం.విజయ్‌ను ఎవరు కొనుగోలు చేస్తారా అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు గంభీర్‌ను అట్టి పెట్టుకోకుండా వదిలేసింది. దీంతో గౌతీని ప్రస్తుతం ఎవరు కొనుగోలు చేస్తారనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఆటగాళ్ల జాబితాను ఎనిమిది ఐపీఎల్ ఫ్రాంచైజీలకు పంపించారు. వీరిలో 281 మంది క్యాప్‌డ్ ప్లేయర్లు, 838 మంది అన్‌క్యాప్‌డ్ ప్లేయర్లు. వీరిలో 778 మంది భారతీయులు, అసోసియేట్ దేశాలకు చెందిన ముగ్గురు ఆటగాళ్లు ఉన్నట్లు బీసీసీఐ వెల్లడించింది. ఆస్ట్రేలియా(58), దక్షిణాఫ్రికా(57), శ్రీలంక(39), వెస్టిండీస్(39), న్యూజిలాండ్(30), ఇంగ్లాండ్(26)కు చెందిన ఆటగాళ్లు ఐపీఎల్ వేలంలో తమ పేర్లను నమోదు చేసుకున్నారు.ఐపీఎల్ పదో సీజన్‌లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ తరఫున రెండు శతకాలను నమోదు చేసిన హాసీమ్ ఆమ్లా... తన దేశానికే చెందిన డుప్లెసిస్, డీకాక్, డేవిడ్ మిల్లర్, మోర్నె మోర్కెల్, రబాడాతో పోటీగా ఈ వేలంలో అత్యధిక ధర పొందే అవకాశం ఉంది. ఈ ఏడాది ఐపీఎల్-11వ సీజన్ ఏప్రిల్ 4న ప్రారంభమై మే 31తో ముగియనుంది. ఏ ఆటగాళ్లు ఏ జట్టులో ఆడతారో, కొత్త ఆటగాళ్లు ఎవరు వస్తారో.. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో ఎవరు అత్యధిక ధర పలుకుతారో తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

ప్రధాని కార్యాలయం నుంచే అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. చట్టాలను తమకు అనుకూలంగా మార్చేందుకు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బీజేపీని వ్యతిరేకించేవారిపై సీబీఐతో దాడులు చేయిస్తున్నారన్నారు. ప్రధాని కార్యాలయానికి ముడుపులు ఇవ్వలేక అరుణాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఆత్మహత్య చేసుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తోందని నారాయణ విమర్శించారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌లపై ఒత్తిడి తీసుకురావడం అప్రజాస్వామికం అన్నారు. సీబీఐ స్పెషల్ జడ్జి లోయా మరణంపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. మెడికల్ కుంభకోణంపై ప్రధానమంత్రి స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ...రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఏమి ఇస్తుందో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు వివరించాలన్నారు. ఏపీపై కేంద్రం చిన్నచూపు చూస్తోందన్న? ఆయన.. పోలవరం ప్రాజెక్ట్ కు ఇచ్చే నిధులపై స్పష్టత ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి.. ప్రత్యేక ప్యాకేజీ నిధులు ఎంతవరకూ సాధించారని రామకృష్ణ సూటిగా ప్రశ్నించారు. రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు నుంచి నిధులు ఇప్పిస్తామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు రాబట్టేందుకు భవిష్యత్‌లో ఉద్యమాలు చేస్తామన్నారు.

వేధింపుల కేసుకు.. ఊళ్లో సెటిల్‌మెంట్

(మొదటి పేజీ తరువాయి)

పోలీసు కంప్లైంట్ ఇచ్చారు. ఖాకీలు చేతులు ముడుచుకుని కూర్చున్నారు. ఇంతలో గ్రామ పెద్దలు సెటిల్‌మెంట్ చేసేందుకు రంగంలోనికి దిగారు. బుచ్చియ్యపేట మండలం మల్లాం గ్రామంలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. ఆ గ్రామానికి చెందిన ఒక అమ్మాయి అనకాపల్లి మండలం కూండ్రం ఉన్నత పాఠశాలలో చదువుకుంటోంది. నిత్యం సైకిలుపై పది కిలోమీటర్ల దూరం వచ్చి వెళ్తుంటుంది. అదే మల్లాం గ్రామానికి చెందిన బి. వెంకట అప్పారావు లారీ డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. అతడి వక్రదృష్టి ఆ అమ్మాయి వైపునకు మళ్లింది. అక్కడి నుంచి ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకోమని నిత్యం వేధిస్తున్నాడు. ఆ విషయాన్ని ఆమె ఇంట్లో చెప్పగా ఫిర్యాదు చేసేందుకు తల్లిదండ్రులు భయపడ్డారు.అయితే మనవరాలి ఇబ్బంది గమనించిన ఆమె తాత సమ్మి సోమునాయుడు బుచ్చియ్యపేట పోలీసు స్టేషన్లో గడిచిన గురువారం ఫిర్యాదు ఇచ్చాడు. అయినా ప్రస్తుతం ఆ స్టేషన్ ఇన్‌ఛార్జి ఎస్ఐ బి.ఈశ్వరరావు కనీస చర్యలు కూడా తీసుకోలేదు. ఇంతలోనే గ్రామ పెద్దలు రంగ ప్రవేశం చేసి తగువును ఊళ్లోనే పరిష్కరించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. కేసు వాపసు తీసుకుంటే 30వేల రూపాయలు ఇస్తామంటూ బేరం మొదలు పెట్టారు. ఒక పక్క చూస్తే పోలీసు ఉన్నతాధికారులు ఈవ్‌టీజింగ్‌ను రూపుమాపుతాం, షీటీంలను ఏర్పాటు చేసి ఆకతాయిల తాట తీస్తాం అంటూ ప్రకటనలు చేస్తున్నారు.క్షేత్ర స్థాయిలో చూస్తే వేధింపులపై ఫిర్యాదు ఇచ్చినా పట్టించుకోని పరిస్థితి. దాంతో వేధింపులకు పాల్పడిన వ్యక్తి దర్జాగా తిరుగుతున్నాడు. ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి కేసు నమోదు చేయడం ద్వారా వెంకట అప్పారావుపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

టీడీపీ నాయకుడి నుండి రక్షణ కల్పించండి

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో ఉన్నతమైన స్థానంలో వున్న యునైటెడ్ బాప్టిస్ నూతన కమిటీను టీడీపీ నాయకులు పుచ్చావిజయకుమార్ చేస్తున్న దాడులు నుండి తమని రక్షించాలని చర్చి చైర్మన్ ఫోరనైన తెలిజయజేశారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ తమ చర్చి కమిటీలోకి తానే చైర్మన్‌గా వ్యవహరిస్తానని తమని బెదిరించి, రౌడీలతో అన్యాయంగా మహిళలని చూడకుండా రౌడీలను తీసుకొచ్చిదాడి చేయించాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమని చర్చిలో కనీసం ఆరాధన కూడా చేయనివ్వకుండా అడ్డుపడుతూ నోటికొచ్చిన విధంగా దూషిస్తున్నాడని వెల్లడించారు. ఆయన చేస్తున్న సంఘవిద్రోహ చర్యలును నుండి తమని రక్షించి, కమిటీ ఎన్నికలు సత్యత్వప్రకారం జరిగే విధంగా న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ చైర్మన్ జాన్‌వెస్లీ, కార్యదర్శి కె. శాంతమ్మ, ఫాస్టర్ దానియేల్, సభ్యుడు కె. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ బస్సులపై కొరడా

(మొదటి పేజీ తరువాయి)

గేటు వద్ద ఆర్‌టీఓ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 15 బస్సులపై కేసులు నమోదు చేసారు. సరైన పరిమిట్లు చూపని కారణంగా వాటిపై కేసులు నమోదు చేసారు. రెండు బస్సులకు టాక్స్ పరిమిట్లు లేనికారణంగా సాయి సర్వాణి ,జామ్ లైన్ బస్సులను సీజ్ చేసారు. ఒకేపరిమిట్‌తో రెండుమూడు బస్సులు రోడ్లపై తిరుగుతున్నాయనే సమాచారంతో దాడులు నిర్వహించినట్లు అదికారులు తెలిపారు. నిత్యం టోల్ గేటు వద్ద దాడులు నిర్వహించి అనుమతులు లేని వాహనాలను సీజ్ చేయడమే కాకుండా యజమానులపై కేసులు నమెదు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఆగలేక.. ముందుకుసాగలేక

(మొదటి పేజీ తరువాయి)

చీమలదండులా కనిపిస్తున్నాయి. అయితే టోల్‌ప్లాజా దగ్గర మాత్రం సదరు వాహనాలకు ఇబ్బందులు తప్పడం లేదు. మామూలు రోజుల కంటే పది రెట్లు ఎక్కువ సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నందున టోల్ ఫీజు చెల్లించే క్రమంలో వాహనాలు బారులు తీరుతున్నాయి. అగనంపూడి సమీపంలోని టోల్ ప్లాజా వద్ద కిలోమీటరు మేర వాహనాలు బారులు తీరాయి. విజయవాడ వైపు పెద్ద సంఖ్యలో వాహనాలు వెళు న్నాయి. అందునా ఆదివారం భోగి కావడంతో శనివారం నగరం నుంచి బయల్దేరిన వారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. వాహనాల సంఖ్యకు అనుగుణంగా టోల్ ఫీజు తీసుకునే బూత్‌లు పెరిగే అవకాశం లేదు గనుక వేచి ఉండక తప్పడం లేదు. గంటల తరబడి నిరీక్షిస్తూ, తమ వంతు వచ్చాక ఫీజు చెల్లించి ఊపిరి పీల్చుకుంటున్నారు. ప్లాజా వద్ద పరిస్థితి ట్రాఫిక్ జామ్‌ను తలపిస్తున్న నేపథ్యంలో బస్సుల్లో ప్రయాణించే వృద్ధులు, చిన్న పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అలాగే ఈ ఇబ్బందిని గమనించిన కొందరు ప్లాజా వద్ద అవస్థలు పడకుండా ఉండేందుకు ఆటోలను ఆశ్రయిస్తున్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ
విశాఖపట్నం
ఆదివారం 14-1-2018

కామర్స్ విద్యార్థులకు 21న టాలెంట్ టెస్ట్

మద్దిలపాలెం, న్యూస్‌లీడర్: ఈ నెల 21వ తేదీన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా, కెరీర్ కౌన్సెలింగ్ సబ్‌గ్రూప్ ఆఫ్ బోర్డ్ స్టడీ.. కామర్స్ విద్యను అందుబాటులోకి తీసుకురావ –నికి ఆన్‌లైన్ పరీక్ష నిర్వహి స్తోంది. ఈ సందర్భంగా విశాఖపట్నం ఐసీఎం భవన్ బ్రాంచి చైర్మన్ సీఏటీ వెంకటరావు మాట్లాడుతూ పది, ఇంటర్, డిగ్రీ కామర్స్ విద్యార్థులకు విజార్డ్ పేరిట టాలెంట్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తిగల వారు ఇంటర్నెట్ ద్వారా ఈనెల 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 0891-27091 నంబర్‌కు సంప్రదించాలన్నారు.

సంక్రాంతి వచ్చింది తుమ్మెద !

○ జిల్లా వ్యాప్తంగా మొదలైన పండుగ హడావుడి

○ కిటకిటలాడుతున్న వస్త్ర దుకాణాలు, నగల షాపులు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: తెల్లవారక ముందే గోవిందా...గోవిందా అంటూ హరిదాసు సంకీర్తనలు, కళ్లు తెరిచే సరికి ఇంటి ముందు అమ్మవేసి గొబ్బిల్ల ముగ్గులు, అమ్మమ్మ వండుతున్న పిండి వంటల ఘుమఘుమలు. కొత్తగా పెళ్లైన అక్కను తీసుకుని పండగకు వచ్చే బావ...ఆ బావను ఆటపట్టించే మరదళ్లు...చిలిపి చేష్టలు...అలకపాన్పులు, కానుకలు ఇలా ఇవన్నీ సంక్రాంతి పండగ ప్రత్యేకమే. ఇది మూడు రోజుల పండుగ. భోగితో మొదలై కనుమతో ముగుస్తుంది. ముక్కనుమను పండుగగా జరుపుకునే వారూ ఉన్నారు. భోగి రోజున ఉదయాన్నే వీధుల్లో భోగి మంటలు వేయడం ఆనవాయితీ.అక్కడ మొదలయ్యే ఉత్సాహం మూడు రోజుల పాటు ఏ మాత్రం తగ్గదు.ముఖ్యంగా రైతులకు ఈ పండుగ ఎంతో ప్రత్యేకమైనది. తొలి పంటను దేవుడికి నివేదించడం ఒక ఆచారంగా వస్తోంది. కొత్త ధాన్యం నుంచి సేకరించిన బియ్యంతో పొంగలి వండి ఇంటిల్లిపాది తింటారు. అలాగే ఎంత దూరాన ఉన్నా పెద్ద పండగగా పిలుచుకునే ఈ సంక్రాంతి పండగ రోజుకు సొంత ఊరికి చేరకుండా ఎవరూ ఉండరు. బస్సులు లేకపోయినా, రైళ్లు కిక్కిరిసిపోయినా సరే అన్ని బాధలను ఓర్చుకుని మరీ ఇళ్లకు చేరిపోతారు. భోగికి ఒక రోజు ముందే ఊళ్లో ఉండాలనుకుంటారు.ఇలా సంక్రాంతి పండుగ ప్రతి ఇంటికీ ఒక కొత్త సందడిని తీసుకొస్తుంది. అలాగే మిగిలిన పండగలకు ఈ పండగ భిన్నంగా గడపడానికే మిక్కిలి శాతం మంది ఇష్టపడతారు. మిగిలిన పండగలకైతే కుటుంబంతో కలిసి సరదాగా సినిమాకు, షికారుకు వెళ్తారు.కానీ సంక్రాంతి రోజున మాత్రం ఇల్లు కదలకుండా కుటుంబీకులతో కలిసి ఆడి పాడి సందడి చేయడానికే ప్రాధాన్యత ఇస్తారు.



వస్త్ర దుకాణాలవద్ద రద్దీ



బస్సు కాంప్లెక్స్ వద్ద పల్లెకు బయలుదేరిన ప్రజలు

కిక్కిరిసిన దుకాణాలు..

సంక్రాంతి నేపథ్యంలో వస్త్ర దుకా ణాలు, నగల షాపులు కొనుగోలు దార్లతో కిటకిటలాడి పోయాయి. ఇసుకవేస్తే రాలని రీతిలో షాపింగ్ మాల్స్ రద్దీతో నిండిపోతున్నాయి. నగర ప్రజలతో పాటుగా గ్రామీణ జిల్లా నుంచి కూడా చాలా మంది కొనుగోలు దారులు వస్తున్న తరు ణంలో నగల దుకాణాలు కళక ళలా డుతున్నాయి.

పిల్లలతో నిండిన పార్కులు...

నగరంలోని పార్కులు చిన్నారులు, పాఠశాలల విద్యార్థులతో సందడిగా మారాయి. స్కూలు సెలవులు కావడంతో వారు తల్లి దండ్రులతో కలిసి నగరానికి వస్తున్నారు. కైలాసగిరి, తెన్నేటిపార్కు, లుంబిని పార్కు, వుడా పార్కు, ఆర్‌కె బీచ్ తదితర సాగరతీర ప్రాంతాలను సందర్శిం చేందుకు వచ్చిన పిల్లలు, మహిళలతో సంక్రాంతి శోభ దర్శనమిస్తుంది.

మత్స్యకారులను ఎస్టీలో చేర్చాల్సిందే

-వారివి గొంతెమ్మకోర్కెలు కావు

-మత్స్యకారుల ఆగ్రహానికి గురికావొద్దు

-మంత్రి కొణతాల రామకృష్ణ



అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న యువత

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ప్రతి నిత్యం గండంతోనే నడుస్తున్న మత్స్యకారులను ఎస్టీ జాబితాల్లో చేర్చాల్సినవసరం వుందని మాజీ రాష్ట్ర వాణిజ్యశాఖ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం దరి మత్స్యకార ఎస్టీ సాధన సమితి అధ్వర్యంలో చేస్తున్న 18వ రోజు రిలేనిరహార దీక్షలకు మాజీ మంత్రి సంఘీబావం తెలియజేశారు. ఈమేరకు కొణతాల మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాన్ని మాత్రమే అడుగుతున్నారని, గొంతమ్మ కొర్కెలు కోరడం లేదని అన్నారు. కొండవాలు ప్రాంత్రాల్లో నివసిస్తున్న గిరిజనులు ఏవిధంగా నైతే దుర్భల జీవితాలు గడుపుతున్నారో అదేవిధంగా మత్స్యకారులు పరిస్థితికూడా అంతే దారుణంగా వుందన్నారు. వేటకు వెళ్ళినప్పుడు సముద్రం నుండి వచ్చేవరకు ఆ కుటుంబం వారికోసం ఎంతగానో భయంతో ఎదురుచూడాల్సిన పరిస్థితి అన్నారు. ఎప్పుడు ఏమౌతాదో తెలయని పరిస్థితులు నెలకొంటాయి. నిత్యం ప్రాణాలను ఫణంగా పెట్టి జీవనాన్ని సాగిస్తున్న మత్స్యకారులను గర్తించి దేశంలో 17 రాష్ట్రాల్లో ఎస్టీ, వెనుకబడిన తరగుతుల్లో చేర్చబడ్డారన్నారు. కాని మన రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామిపై ఇంకా పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాల్సిన బాధ్యత టీడీపీ పార్టీకి వుందన్నారు. ఎన్టీ రామారావు పార్టీ స్థాపనలో అత్యధికంగా వున్న మత్స్యకారుల వలనే అధిక సీట్లు వస్తున్నాయని గుర్తుంచుకోవాలన్నారు. వారి కన్నెర్ర చేస్తే మళ్ళీ అధికారంలోకి రాలేరన్నారు. వారి సహకారంతో అధికారం సాధ్యమైందన్నారు. ప్రభుత్వాలు వారి రుణం తీర్చికోవాలన్నారు. మాజీ మేయర్ పులుసు జనార్ధన్ మాట్లాడుతూ మత్స్యకారుడ్ని మేయర్ చేసిన ఘనత కొణతాలదే నని అన్నారు. రాజకీయాలుకు అతీతంగా మత్స్యకారులును ఎస్టీలో చేర్చాలని వస్తున్న వారందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా జాలారిపేట నుండి మత్స్యకారులు అర్ధనగ్న పదర్శనతో ర్యాలీగా దీక్షాశిభిరానికి చేరుకుని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గరికిన గౌరి, బీఎస్‌పీ నాయకులు, మత్స్యకార ఎస్టీ సాధన సమితి నాయకులు బుడ్డా నీలకంఠం మూగి శ్రీరామమూర్తి, బర్రి కొండబాబు, కంటుముచ్చు తాతారావు, డి. రామకృష్ణ, మూగి సూర్యనారాయణ, మూగి రాముడు, తిరుపతి నర్శింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో మాట్లాడుతున్న కొణతాల

27 నుంచి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల నిరవధిక సమ్మె



సమ్మె గురించి వివరిస్తున్న కుమార్

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: సమస్యలు పరిష్కారనికై ఈ నెల 27 వ తేది నుండి రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల నిరవధిక సమ్మె జరగనున్నట్లు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షుడు ఆర్‌కెఎస్వీ కుమార్ తెలియజేశారు. సిఐటియూ కార్యలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ పీస్‌రేట్ కార్మికులందరూ నిరవధక సమ్మె చేయాలని అన్ని కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చిందన్నారు. దీనిలో భాగంగా విశాఖ జిల్లాలో సంపూర్ణంగా సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు. అనేక సంవత్సరాల నుండి రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 25వేల మంది కాంట్రాక్ట్ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తోందన్నారు. వీరికి ఏ విధమైన ఉద్యోగ భద్రత కాని, కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, శెలవులు వంటి కార్మిక చట్టాలేమీ అమలు కావడం లేదని వెల్లడించారు. కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏపీఈపీడీసీఎల్ కంపెనీ కార్యదర్శి పి సత్యన్నారయణ, అధ్యక్షుడు టి. పరుశురాం, కార్యదర్శి కేదారేశ్వరరావు పాల్గొన్నారు.

జైల్‌భరోను జయప్రదం చేయండి

అఖిలపక్ష కార్మిక సంఘాలు, ఉద్యోగ ఫెడరేషన్లు పిలుపు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా జనవరి 30న నిర్వహించనున్న జైల్‌భరో ను జయప్రదం చేయాలని అఖిలపక్ష కార్మిక సంఘాలు, ఉద్యోగ ఫెడరేషన్లు నాయకులు పిలుపునిచ్చారు. జగదాంబ జంక్షన్ దరి సీపీఎం పార్టీ కార్యలయంలో శనివారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. విశాఖలో జయప్రదం చేసేందుకు ఎకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించాయి. ఈ మేరకు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పరిధిలో 10 రాష్ట్ర ప్రభుత్వాలోని 12 డిమాండ్స్‌పై దేశవ్యాప్తంగా కార్మికసంఘాలు జాతీయ సమ్మెలు నిర్వహించాయన్నారు. గత ఏడాది నవంబర్‌లో న్యూడిల్లీలో లక్షలాది మందితో మహాపడావ్ నిర్వహించాయి. ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించి కార్మిక సంఘాలతో చర్చించి సమస్యలు పరిష్కారిస్తామని ఆశించాయన్నారు. కానీ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మికుల, ప్రజల దేశ ప్రయోజనాలను స్వదేశీ, విదేశీ బహుళజాతి సంస్థలు, కార్పొరేట్లకు ఫణంగా పెడుతున్నారన్నారు.మన జాతీయ పతాకం మువ్వెన్నెల జెండాని ప్రపంచ గగన వీధిల్లో ఎగురవేస్తున్న ఎయిర్ ఇండియాలో 49 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించడం దారుణమన్నారు. చిల్లరవర్తకంలో 49 శాతం నుండి 100 శాతం ఎఫ్‌డిఐలను అనుమతించిందన్నారు. విశాఖలో పెద్ద ఎత్తున్న కార్మికుల ప్రజలు వ్యతిరేకిస్తున్న డీసీఐని ప్రైవేటీకరణ ప్రక్రియ ఆపడం లేదని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కార్మికవర్గం పోరాటం ఉధృతం చేయాలని పిలుపునిస్తున్నామన్నారు. విశాఖలో జరగనున్న పోరాటంలో ప్రజలను భాగస్వాములు చేసేందుకు కార్యక్రమాలు చేపడుతన్నామని తెలిపారు. సమావేశాలు, జిల్లా సదస్సులు, కరపత్రాలు పోస్టర్లు ద్వారా విస్తృతప్రచారం చేయడానికి నిర్ణయించడమైందన్నారు. జోన్లువారిగా బైక్ ర్యాలీలు, జాతాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఎం జగ్గనాయుడు, ఆర్కేఎస్వీకుమార్, వివిఎస్. పద్మనాభరాజు కె. వి. సత్యన్నారాయణ, ఎ. కృష్ణమోహన్, కె.ఎం. శ్రీనువాసురావు, తదితరులు పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న జగ్గునాయుడు

భాష్యం స్కూల్లో బస్సు డ్రైవర్లకు శిక్షణా తరగతులు

ఎన్ఏడీ,న్యూస్‌లీడర్: స్థానిక ఎన్ఏడి బ్రాంచి భాష్యం స్కూల్లో బస్సు డ్రైవర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు.మోటారు వెహికల్స్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్ ,గణేష్ రెడ్డి నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో బస్ డ్రైవర్లకు పలు సూచనలు తెలిపారు ముఖ్యంగా బస్ డ్రైవర్లు డ్రైవింగ్ చేసినప్పుడు విధిగా యూనిఫామ్ ధరించాలని తెలిపారు .ముఖ్యంగా అనుమతితో కూడిన పత్రాలు తమ వద్ద ఎప్పుడు ఉంచుకోవాలని చెప్పారు .లైసెన్సు లేకుండా బస్సులు నడవరాదన్నారు. .ముఖ్యంగా వాహనం నడినప్పుడు సెల్‌ఫోన్‌లో మాట్లాడరాదని మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. విద్యార్థులను గమ్యస్థానాలకు చేర్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని డ్రైవంగ్‌కు మెళకువల గురించి వివరించారు.తదానంతరం డ్రైవర్లచే ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ సీఈఓ ఎం సత్యం, జడ్ఈ ఓ వెంకట్ , పాఠశాల ప్రిన్సి పాల్ కె. మణికంఠ, ట్రాన్స్‌పోర్టు ఇన్‌చార్జులు నాగేశ్వరరావు,ప్రసాద్,అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు, డ్రైవర్లు పాల్గొన్నారు .



ఏటీఎంలో నగదు అందుబాటులోకి తీసుకురావాలి

సీపీఎం నాయకులు డిమాండ్



ఏటీఎం కార్డులతో నిరసన తెలుపుతున్న దృశ్యం

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ఎటీఎంలు ద్వారా దాచుకున్న ప్రజల సొమ్మును అందుబాటులోకి తీసుకురావాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి శనివారం ధర్నా చేపట్టారు. ఈ మేరకు నాయకులు మాట్లాడుతూ సామాన్యుల సొమ్మును బడాబాబులకు దారదత్తం చేసే ఎఫ్ఆర్‌డిఐ బిల్లును ప్రవేశపెట్టే ప్రయత్నాలు ఉపసంహారించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రజలకు ఎటీఎం సెంటర్‌లలో డబ్బులు లేకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎక్కడ చూసిన నో క్యాష్ బోర్డులు దర్శనమిస్తున్నాయన్నారు. బ్యాంకులు దివాలా తీసే మోడా ప్రభుత్వ నిర్ణయాలు వెనక్కితీసుకోవాలన్నారు. జీఎస్‌టీ, నోట్లరద్దుతో నల్లధనం వెలికితీసాత్తమని చెప్పి, సామాన్యులు నడ్డివిరగొడుతున్నారని మండిపడ్డారు. అసలే పండుగ సమయం కావడంతో బ్యాంకుల్లో డబ్బులు లేక ఎటీఎంల్లో క్యాష్ రాకపోవడంతో సామాన్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు దాచుకున్న సొమ్మును బహుళజాతి సంస్థలకు, బడాకంపెనీలకు దారదత్తం చేస్తున్నారని ఆరోపించారు. బ్యాంకులు, ఎటీఎంలో ప్రజల సొమ్మును అందుబాటులోకి తీసుకురాకపోతే సీపీఎం పార్టీ చేస్తున్న ఆందోళన తీవ్రతరం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగన్, కృష్ణ, ప్రదీప్, చలపతి, బేగం, వై.రాజు తదితరులు పాల్గొన్నారు.

అన్నం పరబ్రహ్మా స్వరూపం



అన్నదానం నిర్వహిస్తున్న హనుమంతురావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: లయన్స్‌క్లబ్ నార్త్ ఈస్ట్ కమిటీ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో సేవాసంస్థ లయన్స్‌క్లబ్‌ను స్థాపించిన దివంగత మెల్విన్ జోన్స్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖ మహా నగరంలో గల వివిధ ఆశ్రమాల్లోనూ సేవా సంస్థల్లోనూ అన్నదాన కార్యక్రమాన్ని గత 12 రోజులు గా నిర్వహించినాము. ఈ 13వ రోజున దాబాగార్డెన్స్ ప్రేమ సమాజంలో గల బాలబాలికలకు, వృద్ధులకు అన్న ప్రసాద వితరణ (నారాయణ సేవ) నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రేమ సమాజం గౌరవ కార్యదర్శి మట్టపల్లి హనుమంతరావు హాజరై అన్న ప్రసాద వితరణ చేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ అన్నం పరబ్రహ్మాస్వరూపమని ప్రతి ఒక్కరూ అన్నప్రసాద వితరణ చేయాలన్నారు. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం ఉత్తమమని పేర్కొన్నారు. చక్కని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయన్స్‌క్లబ్ నార్త్ ఈస్ట్ కమిటీ సభ్యులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ నార్త్ ఈస్ట్ అధ్యక్షులు కడిమిశెట్టి గాంధీ, కార్యదర్శి టి. రమణ గుప్త, కోశాధికారి కె.రాధ, ప్రముఖ ఆధ్యాత్మి కవేత్త ఎం.వి.రాజశేఖర్, లయన్స్‌క్లబ్ ప్రతినిధి ఎస్.సోమ రాజు, క్లబ్ ప్రతినిధులు తదిత రులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు ఇగ్నో ప్రవేశాల్లో ఫీజు రాయితీ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో)లో చేరే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పూర్తి ఫీజు రాయితీ పథకాన్ని ప్రకటించింది. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ఇగ్నో ఈ ఏడాది నుంచి ఈ వెసులబాటును కల్పిస్తుందని ఇగ్నో విశాఖ ప్రాంతీయ సంచాలకుడు డాక్టర్ ఎస్.రాజారావు తెలిపారు. అన్ని రకాల అడ్మిషన్లకు ఈ నెల 31వ తేదీ చివరి తేదీ అని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఉషోదయ జంక్షన్, ఎంవిపి కాలనీ లో వున్న ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని లేదా ఇగ్నో అధ్యయన కేంద్రాలనుగాని, 0891-2511200/300/400, 8499084428 ఫోన్ నెంబర్లలో కూడా సంప్రదించవచ్చు.

శోభన్‌బాబు క్యాలెండరు ఆవిష్కరణ



మల్కాపురం, న్యూస్‌లీడర్ : మల్కాపురం జీవీఎంసీ 48వ వార్డు ప్రకాష్ నగర్ లో నటభూషణ్ శోభనబాబు అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఏడు గుళ్ళు సెంటర్ వద్ద శనివారం శోభనబాబు క్యాలెండరు ను పెంటకోట అప్పల నాయుడు ఆవిష్కరణ చేసారు . ఈ కార్యాక్రమంలో కృష్ణ, రాము, అది , శోభనబాబు అభిమానులు పాల్గున్నార

వివేకానంద సంస్థకు రూ. 50 వేల విరాళం

నిర్వాహకులకు చెక్కు అందించిన వి.జె.ఎఫ్. అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:

పాతనగరంలో సేవలు అందిస్తున్న శ్రీ వివేకానంద స్వచ్ఛంధ సేవా సంస్థకు వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు 50 వేల రూపాయల ఆర్థికసాయాన్ని ప్రకటించారు. ఈ మేరకు శనివారం తొలివిడతగా 25 వేల చెక్కును సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ జహీర్‌అహ్మద్, అధ్యక్షులు సూరాడ అప్పారావులకు శ్రీనుబాబు అందజేశారు. ఇప్పటికే ప్రతిఏటా 25 వేలు సంస్థ నిర్వహించే అన్నదానానికి అందజేస్తున్నట్లు శ్రీనుబాబు వివరించారు. వివేకానంద వృద్ధాశ్రమానికి రెండు మంచాలు కూడా అందజేయడం జరిగిందని తెలిపారు. ఏప్రిల్ 15న మరో 25 వేలు నగదుతో పాటు మరో రెండు మంచాలు కూడా అందజేయనున్నట్టు తెలియజేశారు. భవిష్యత్‌లో సంస్థ చేపట్టే అన్ని కార్యక్రమాలకు తమవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని శ్రీనుబాబు చెప్పారు. ఈ సంస్థ చేపట్టే అన్నదాన కార్యక్రమానికి గత పదేళ్లుగా తనవంతు సహకారం అందించడం జరుగుతుందన్నారు.



సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం

ఎడిటోరియల్

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు పుష్యమాసం శుక్లపక్షం

బ.త్రయోదశి రా. 2:32 వరకు
జ్యేష్ఠ మ. 11:03 వరకు
వర్జ్యం రా 10:04 నుండి 11:53 వరకు
దు.ము: సా. 4-02 నుండి 5-02 వరకు
రా.కా: సా.4-07 నుండి 5-47 వరకు

ఆదివారం 14-1-2018

న్యాయమే న్యాయం కోరిన వేళ

దేశ పౌరులందరికీ న్యాయం ప్రసాదించాల్సిన న్యాయాధీశులే న్యాయాన్ని అర్థిస్తూ ప్రజల ముందుకు రావడం ఆశ్చర్యకరమే కాదు ఆందోళనకరం కూడా. భారతదేశ చరిత్రలోనే తొలిసారిగా సుప్రీంకోర్టుకు చెందిన నలుగురు అత్యంత సీనియర్ న్యాయమూర్తులు జస్టిస్ జాస్తి చలమేశ్వర్, జస్టిస్ రంజన్ గగోరు, జస్టిస్ మదన్ బి లోకూర్, జస్టిస్ కురియన్ జోసెఫ్ శుక్రవారం పాత్రికేయులతో సమావేశం ఏర్పాటు చేయడమే ఒక అసాధారణ పరిణామం. సుప్రీంకోర్టులో చోటు చేసుకుం టున్న విపరీత పోకడల పట్ల ఆందోళన వ్యక్తం చేయడంతో పాటు భారత ప్రధాన న్యాయమూర్తి వ్యవహరిస్తున్న తీరును ఈ నలుగురు న్యాయ మూర్తులు బహిరంగంగానే ప్రశ్నించడం గమనార్హం. దేశంలో న్యాయ వ్యవస్థ దుస్థితికి ఈ పరిణామం నిలువెత్తు నిదర్శనమని న్యాయకోవిదులు చేస్తున్న విశ్లేషణ సహేతుకంగానే కనిపిస్తోంది. న్యాయవ్యవస్థలో ప్రతికూల ప్రభావాలపై ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాసినా గోడు పట్టించుకోనందునే మరో దారి లేక మీడియా ముందుకొచ్చామని న్యాయమూర్తులే ఘోషిస్తుంటే అంతకన్నా దిగ్భ్రాంతికర అంశం మరొకటి ఏముంటుంది? సర్వోన్నత న్యాయస్థానాధీశులుగా ఉన్న వీరి పరిస్థితే ఇలావుంటే ఇక దేశంలో సామాన్య పౌరుల గోడు పట్టించుకొనే దిక్కేముంటుంది. సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి సహచర న్యాయమూర్తుల్లో ప్రథముడే కానీ, ఆయనకంటూ ప్రత్యేకంగా అపరిమిత అధికారాలు లేవని, న్యాయ పరిపాలనలో కేసుల బదలాయింపుల్లో సీనియారిటీనీ పక్కన బెట్టి వ్యవహారిం చారంటూ ఇప్పుడు జస్టిస్ దీపక్ మిశ్రాను ఈ నలుగురు న్యాయమూర్తులు విమర్శించడం, ఒకటి రెండు కేసులను కూడా వారు బహిరంగంగానే ఉదహరించడం పెద్ద చర్చకు దారితీసేదే. ప్రధానంగా కొలీజియం వ్యవస్థపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఉదహరిస్తూ మెజార్టీ న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పును వమ్ము చేయడానికి మరో బెంచ్ ఏర్పాటు చేయడం న్యాయమూర్తుల నియామకాలపైనే తీవ్ర ప్రభావం చూపిందని న్యాయమూర్తులు ఆందోళన వెలిబుచ్చడం గమనార్హం. వైద్య ప్రవేశాలకు సంబంధించి వీరు ఉదహరించిన మరొక కేసు విషయంలోనూ సంప్రదాయాలకు, మార్గదర్శకాలకు తిలోదకాలు ఇచ్చి ప్రధాన న్యాయమూర్తి వ్యవహరించిన తీరు ఆందోళన కలిగించేదే. న్యాయమూర్తులుగా ఉంటూనే ఇలా బహిరంగంగా దేశ ప్రధాన న్యాయమూర్తిని విమర్శించడం సరైనదా కాదా అనే చర్చ పక్కనబెడితే న్యాయవ్యవస్థ గాడి తప్పుతున్న విషయాన్ని ఈ పరిణామం గుర్తుచేస్తోంది. అన్యాయం, అక్రమాలు రాజ్యమేలినప్పుడు, హక్కులు కాలరాయబడినప్పుడు, అధికార మదంతో పౌరుల స్వేచ్ఛను ప్రభుత్వాలు హరించినప్పుడు 'మీ పక్షాన మేమున్నామంటూ' కొండంత అండగా నిలవాల్సిన న్యాయవ్యవస్థే 'ధర్మం దేహీ' అని న్యాయాన్ని అర్థించాల్సిన దుస్థితికి కారణమెవ్వరని ప్రశ్నిస్తే వేళ్లన్నీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపైకే మళ్లుతాయి. రాజకీయ ప్రమేయానికి ఆస్కారం లేకుండా, స్వతంత్రంగా నడవాల్సిన న్యాయవ్యవస్థలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే విపరీతమైన పోకడలు, ధోరణులు పెరిగిపోయాయన్నది నిర్వివాదాంశం. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టినా టికే జస్టిస్ దీపక్ మిశ్రాపై అవినీతి ఆరోపణలు ఉన్నమాట కూడా యథార్థం. న్యాయకోవిదులు అనేక మంది ఆయన నియామకంపై అప్పట్లోనే అభ్యంతరాలు వ్యక్తం చేసినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. అధికారం లోకి వచ్చిన తరువాత అన్ని వ్యవస్థలనూ భ్రష్టు పట్టించిన బీజేపీ ప్రభుత్వం న్యాయవ్యవస్థనూ వదల్లేదు. కీలకమైన కేసుల్లో హిందూత్వ శక్తులకు అనుకూలంగా తీర్పులు వచ్చే విధంగా న్యాయస్థానాలను ప్రభావితం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని వచ్చిన ఆరోపణలకు నేడు సుప్రీం కోర్టులో జరుగుతున్న పరిణామాలు బలం చేకూరుస్తున్నాయి. ఇవి చాలా ప్రమాద కరమైనవి. దేశాన్ని నియంతృత్వం వైపు నడిపించేవి. రాజ్యాంగం ప్రకారం శాసన, కార్య, న్యాయ నిర్వాహక వ్యవస్థలు సమతుల్యంగా పనిచేయాల్సి వుంటుంది. మొదటి రెండు వ్యవస్థలు చట్టవ్యతిరేక నిర్ణయాలు తీసుకొంటే వాటిని న్యాయవ్యవస్థ జోక్యం చేసుకొని రాజ్యాంగ రక్షణకు పూనుకోవాల్సి వుంటుంది. దీనికి న్యాయవ్యవస్థ రాజకీయ ప్రభావాలకు లోనుకాకుండా స్వతంత్రంగా వ్యవహరించడం ముఖ్యమైనది. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో ఈ స్వతంత్రత కొరవడుతోందని నలుగురు సుప్రీం కోర్టు నాయమూర్తులు వెల్లడించిన అంశాలు తెలియజేస్తున్నాయి. మన సామాజిక వ్యవస్థలో ఏర్పడిన తీవ్రమైన సంక్షోభానికి ఇతర వ్యవస్థలతోబాటు న్యాయ వ్యవస్థలో తలెత్తిన ఈ వివాదం ఒక సంకేతం.


పిల్లలు, పెద్దలు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే సంక్రాంతి పండుగ వచ్చేసింది. హిందూ పండగల్లో పెద్ద పండుగగా పిలవబడే ఈ పండుగ విశేషాలను తెలుసుకుందాం.



సంబరాల సంక్రాంతి రానే వచ్చింది..

సంక్రాంతి విశిష్టత

సంక్రాంతి లేదా సంక్రమణము అంటే మారడం అని అర్థం. సూర్యుడు మేషాది ద్వాదశ రాశులందు క్రమంగా పూర్వరాశి నుంచి ఉత్తరరాశిలోకి ప్రవేశించడం సంక్రాంతి. అందుచేత సంవత్సరానికి పన్నెండు సంక్రాంతులు ఉంటాయి. అయినా పుష్యమాసంలో, హేమంత ఋతువులో, శీతగాలులు వీస్తూ మంచు కురిసే కాలంలో సూర్యుడు మకరరాశిలోకి మారగానే వచ్చే మకర సంక్రాంతికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఇది జనవరి



మాసంలో వస్తుంది. మకర సంక్రాంతి రోజున, అంటే జనవరి 15 తేదీన సూర్యుడు ఉత్తరాయణ పథంలో అడుగుపెడతాడు. ఈరోజు నుంచి స్వర్గద్వారాలు తెరచి ఉంటాయని పురాణాలు పేర్కొన్నాయి.ఆంధ్రులకు పెద్ద పండుగ సంక్రాంతి.ఇది కొన్ని ప్రాంతాలలో మూడు రోజులు (భోగి, మకర సంక్రమణం, కనుమ) ఇతర ప్రాంతాలలో నాలుగు రోజులు (నాలుగోరోజు ముక్కనుమ) జరుపుతారు. కావున దీన్ని పెద్ద పండుగ అంటారు. ముఖ్యంగా పంట చేతికొచ్చిన ఆనందంలో రైతులు ఈ పండుగ జరుపుకుంటారు కాబట్టి రైతుల పండుగగా కూడా దీన్ని అభివర్ణిస్తారు. మకర సంక్రాంతితో ఉత్తరాయణం మొదలవుతుంది.

ఉత్తరాయణం..

సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణము. మకర సంక్రమణము నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభము అవుతుంది. ఆ తరువాత కుంభ, మీన, మేష,వృషభ, మిథున రాశులలో కొనసాగినంత కాలము ఉత్తరాయణము. శారీరక పరిశ్రమకు, పూజలకు, సాధనలకు, కృషికి అనువైన, అవశ్యకత ఉన్న కాలము ఉత్తరాయణము. పన్నెండు నెలల సంవత్సర కాలములో ఆరు నెలల దక్షిణాయణము దేవతలకు ఒక రాత్రి, ఆరు నెలల ఉత్తరాయణము దేవతలకు ఒక పగలు. కనుక దేవతలు మేలుకునే కాలము ఉత్తరాయణ పుణ్య కాలము. కనుకనే ఉత్తరాయనము వరకూ ఎదురు చూసి ఉత్తరాయణము ప్రవేశించిన తర్వాత తనువును చాలించాడు మహానుభావుడైన భీష్ముడు.

సంక్రాంతి సంబరాలు



రెండవ రోజయిన సంక్రాంతి రోజున పాలు పొంగించి, దానితో మిఠాయిలు తయారు చేస్తారు. దాదాపుగా అందరి ఇళ్ళలో అరిసెలు, బొబ్బట్లు, జంతికలు,చక్కినాలు, పాలతాలుకలు, సేమియాపాయసం, పరమాన్నం, పులిహోర, గారెలు మొదలయిన వంటకాలు చేసి, కొత్తబట్టలు ధరించి ఈ పండుగను ఆస్వాదిస్తారు.ఈ రోజున పితృదేవతలకు తర్పణాలు వదులుతారు.ప్రతీ సంక్రమణానికీ పితృతర్పణాలు ఇవ్వాలి. కాని మిగిలిన పదకొండు సంక్రమణాలకు ఇవ్వక పోయినా, ఈ మకర సంక్రమణానికి మాత్రం తప్పకుండా పితృ తర్పణాలు ఇస్తారు. సంక్రాంతి రోజులలో మనము చూసే ఇంకో సుందర దృశ్యం. గంగిరె ద్దులను ఆడించే గంగిరెద్దులవారు. చక్కగా అలంకరించిన గంగిరెద్దులను ఇంటింటికీ తిప్పుతూ, డోలు, సన్నాయి రాగాలకు అనుగుణంగా వాటిచేత చేయించే నృత్యాలు చూడటానికి చాలా రమణీయంగా ఉంటాయి. ఆ గంగిరెద్దులు మనము ఇచ్చే కానుకలను స్వీకరిస్తున్నట్లుగా తలలు ఊపుతూ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మోకాళ్ళ మీద వంగటం వంటి విద్యలు వాటికి నేర్పిస్తారు. హరిలో రంగ హరీ అంటూ నడినెత్తిపై నుంచి నాసిక దాకా తిరుమణి పట్టెలతో, కంచు గజ్జెలు ఘల్లుఘల్లుమనగా చిందులు త్రొక్కుతూ, చేతుల్లో చిరుతలు కొడుతూ కోడిగుడ్డు లాంటి బోడి తలపై రాగి అక్షయపాత్ర కదలకుండా హరిదాసు ప్రత్యక్షమవుతాడు.



భోగి మంటలు....

ఇది సాధారణంగా జనవరి 14న జరుపుతారు. ఈ రోజున ఉదయం తెల్లవారక ముందే, అంటే 3:30, 4:00 మధ్యలో అందరూ లేచి భోగి మంటలు వెలిగిస్తారు. ఇంట్లో ఉండే పాత చీపుర్లు, తట్టలూ, విరిగిపోయిన బల్లలూ వగైరాలను వదిలేసి, కొత్తవాటితో నిత్య నూతన జీవితం ఆరంభించ టానికి గుర్తుగా కూడా ఈ రోజున భోగి మంటలు వెలిగిస్తారు.

కనుమ...

మూడవ రోజయిన కనుమ వ్యవసాయంలో తమకు ఎంతో చేదోడువాదోడు ఉన్నందుకు పశువులకు శుభాకాంక్షలు తెలుపటానికి జరుపు తారు. కొన్ని ప్రాంతాలలో కోడి పందాలు కూడా నిర్వహిస్తారు. అయితే ఆ పందాలను జీవహింసగా భావించి రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది. అంతే కాదు, వనభోజనాలను కూడా ఈరోజే నిర్వహిస్తుంటారు. కనుమ నాడు మినుము తినాలనేది సామెత. దీనికి అనుగుణంగా, ఆ రోజున గారెలు, ఆవడలు చేసుకోవడం ఆనవాయితీ. కనుమ మరునాటిని ముక్కనుమ అని అంటారు. దీనికి బొమ్మల పండుగ అని పేరు. దక్షిణ భారతదేశం లోని ప్రజలు ఈ పండుగ మూడు రోజులను శ్రద్ధాసక్తులతో జరుపుకుంటారు. ఉత్తర భారతదేశంలో మాత్రం ఈ పండుగలోని రెండవ రోజయిన మకర్‌సంక్రాంతి లేదా లోరీని మాత్రమే జరుపుకుంటారు.కనుమ రోజున మాంసాహారం తినడం ఆంధ్రదేశాన ఆనవాయితీగా వస్తుంది.

ముగ్గులు...

రాళ్ళు రప్పలూ లేకుండా ఒక పద్ధతిలో అలకబడిన నేల, మేఘాలు లేని ఆకాశానికి సంకేతం. ఒక పద్ధతిలో పెట్టబడు చుక్కలు రాత్రి వేళ కనిపించే నక్షత్రాలకు సంకేతం. చుక్కలచుట్టూ తిరుగుతూ చుక్కలను గళ్ళలో ఇమిడ్చే ముగ్గు ఖగోళంలో ఎప్పటికప్పుడు కనిపించే మార్పులకు సంకేతం. ఎంత పెద్దదైనా చిన్నదైనా ముగ్గు మధ్య గడిలో పెట్టే చుక్క సూర్య స్థానానికి సంకేతం. ఇంకొక దృక్పథంలో గీతలు స్థితశక్తికి (స్టాటిక్ ఫోర్స్),చుక్కలు గతిశక్తి (డైనమిక్ ఫోర్స్)కు సంకేతా లని, మరియు ముగ్గులు శ్రీ చక్ర సమర్చనా ప్రతీకలని శక్తి తత్త్వవేత్తలు అంటారు. ఇక వివిధ ఆకారాలతో వేయు ముగ్గులు విల్లు ఆకారం పునర్వసు నక్షత్రానికీ, పుష్పం పుష్యమీ నక్షత్రానికీ పాము ఆకారము ఆశ్లేష కూ, మేక, ఎద్దు, పీత, సింహం, ఇలాంటివి మేష, వృషభ, మిధున, కర్కాటక రాసులకూ, తొమ్మిది గడుల ముగ్గు నవగ్రహాలుకూ సంకేతాలుగా చెప్పచ్చు.



బొమ్మల కొలువు



సాయంత్రం పూట చాలా ఇళ్ళలో స్త్రీలు, చిన్న పిల్లలు బొమ్మల కొలువును ఏర్పాటు చేస్తారు.దీనిలో పిల్లలు తమ దగ్గర ఉన్న వివిధ రకాల ఆటవస్తువులను ప్రదర్శనగా ఉంచి ఆనందిస్తారు. ఇంకొం త మంది భోగి పళ్ళ పేరం టం ఏర్పాటు చేస్తారు. ఇక్కడ పేరం టాళ్ళు మరియు బంధు వులు సమావేశమై, రేగిపళ్ళు, శన గలు,పూలు, చెరుకుగ డలు, మరియు కొన్ని నాణా లను కొత్త బట్టలు వేసుకున్న పిల్లలపై ఆశీర్వాద సూచకంగా కుమ్మరించి దిష్టి తొలగి స్తారు. ఈ పేరంటానికి వచ్చి నవారికి తాంబూలాలతో పాటు పట్టుబట్టలు, పసుపు, కుంకు మలు పెట్టడం ఆనవాయితీ.

దానాదులు..



ఉత్తరాయణ పుణ్యకాలమైన సంక్రాంతి రోజున చేయు ఏ దానమైన శ్రేష్ఠమైనదని చెప్పబడింది. ధాన్యం, ఫలాలు, విసనకర్ర, వస్త్రం, కాయగూరలు దుంపలు, నువ్వులు, చెరకు మొదలయినవి దానం చేస్తారు. ఇవి కాక ఈ కాలమందు చేయు గోదానం వలన స్వర్గ వాసం కలుగునని విశ్వసిస్తారు.

గొబ్బెమ్మలు..

పెద్ద వయసు స్త్రీలు ముగ్గులు పెడుతుంటే చిన్న వయసు ఆడపిల్లలు ఆవు పేడతో చేసి పెట్టే గొబ్బెమ్మలు కృష్ణుని భక్తురాళ్ళైన గోపికలకు సంకేతం. ఈ ముద్దల తలమీద కనుపించే రంగుల పూలరే కులు, పసుపు కుంకు మలు ఆ గోపికలందరూ భర్తలు జీవించియున్న పుణ్యస్త్రీలు కు సంకేతం. ఆ గోపికా స్త్రీల రూపాలకు సంకేతమే గోపీ బొమ్మలువ గొబ్బెమ్మలు. మధ్య ఉండే పెద్ద గొబ్బెమ్మ గోదాదేవికి సంకేతం. సంక్రాంతి రోజులలో వీటి చుట్టూ తిరుగుతూ పాటలు పడుతూ నృత్యం చేసే బాలికలంతా కృష్ణ భక్తి తమకూ కలగాలని ప్రార్థిస్తుంటారు.



తిరుమల చరితామృతం

అవి కూడా ఎన్నో ఉండేవి కాదు. ప్రధాన మంత్రో, రాష్ట్రపతో లేదా ముఖ్యమంత్రి, గవర్నరులు కొండకు వస్తే, వారికి వారితో వచ్చే పరివారానికీ - ఈ అన్ని కాటేజీలు ఇచ్చేసేవారు. ఈ కాటేజీలు కట్టడానికి డబ్బు ఇచ్చిన దాతలకు చాలా ఇబ్బంది. అదీకాక, భద్రత, ఇతర సదుపాయాలు చేయాలంటే, ఎన్నో కాటేజీలలో చేయాలి కనుక ఇబ్బంది. వి.ఐ.పిలు రాక మానరు.
వారికీ, వారితో వచ్చేవారికి సదుపాయాలు చేయక తప్పదు. అందుకని, అన్ని సౌకర్యాలు కలిగి అందరినీ ఒకేచోట ఉంచి, యాత్రికులకు ఇబ్బంది లేకుండా చేయాలని పద్మావతీ అతిథిగృహం కట్టడం జరిగింది. దాని కథ అంతా విపులంగా 'నాహం కర్తా హరిః కర్తా'లో రాశాను. అసెంబ్లీలో గొడవ -విఐపిల కోసం దేవస్థానం డబ్బు తగలేస్తోందని. అందుకని అది కూడా దాతల పథకంలోకి వెళ్లింది.

ఆ అతిథిగృహం కూడా సదుపాయాలు అన్నీవున్నా... భోగాలకోసం ఏర్పాట్లు చేయలేదు. పెద్దలు వచ్చినప్పుడు వారికోసం వచ్చే వారు చాలా మంది ఉంటారు. అందరికీ సానుకూలంగా ఉండేటట్లు విశాలంగా ఏర్పాట్లు చేశాం కాని, విఐపిలు రానప్పుడు ఆ అతిథిగృహంలో వుండటం ఒక స్టేటస్ సింబల్‌గా తయారయ్యింది. రాష్ట్రపతి ఉన్న గదిలో వున్నాం, ఇందిరాగాంధీ ఉన్న గదిలో ఉన్నాం. అందులో ఉండే మనం కూడా ప్రధాన మంత్రో, రాష్ట్రపతో -అన్నట్లు తయారయింది. అలా మొదలయ్యింది.... నెమ్మదిగా ధనికులు దేవస్థానాలకు విరాళాలిచ్చి, వారే స్వయంగా నిర్మాణాలు చేపట్టి, అందులోని అన్ని అవసరాలు సమకూర్చే బాధ్యత కూడా వారే తీసుకొని, వాటిని సక్రమంగా నిర్వహించడానికి వారి సిబ్బందినే నియమించే సంప్రదాయం మొదలైంది.
రెండు మూడు లక్షల విరాళాలతో కనీస సదుపాయాలతో కట్టే అతిథిగృహాల స్థానంలో రెండుస్టార్‌ల, ఐదుస్టార్‌ల విలాసగృహాలు కట్టడం, వాటిని నిర్వహించడానికి ప్రత్యేక సిబ్బంది వారి వారి కంపెనీల ద్వారా ఏర్పాటు చేయడం -వారికి, వారి తరపున వచ్చే వారికి అన్నిసదుపాయాలు

అతిథి గృహాలకు పోటీ ఎక్కువైంది



ఏర్పాటుకు అవకాశం... ఒకరిని మించి ఒకరు ఇంకా బాగుండే అతిథిగృహాలు కట్టాలన్న పోటీపడి కట్టే సంప్రదాయం వచ్చేసింది. కోటి రూపాయలు విరాళమిచ్చి అతిథిగృహాలు కట్టే నిర్ణయాలు చేస్తున్నాం. అలా డబ్బు ఇవ్వగల వాళ్లు చాలా మంది పలుకుబడికలవాళ్లే కదా!... ఇంతా చేస్తే అందులో మూడో నాలుగో గదులు... మహా వుంటే ఎనిమిదిమంది, పదిమంది ఉండవచ్చు- దేవస్థానం డబ్బు ఖర్చు పెట్టకపోయినా, విలువైన స్థలం కొండమీద కేటాయించాల్సి వస్తుంది. కష్టపడి పెంచిన చెట్లు కొట్టి ఈ కట్టడాలు కట్టాల్సి వస్తుంది. వీటికి కావాల్సిన రోడ్డు, నీటి, విద్యుత్, మురుగు సౌకర్యాలకు ఏర్పాట్లు దేవస్థానం చేయాల్సిందే కదా. ఇదే స్థలం సామాన్య భక్తుల అవసరాల కోసం నిర్మాణం చేస్తే, వందల మందిని 40 ఏళ్ల క్రితం కొండమీద ఏసిలకు అవసరమే ఉండేదికాదు. చెట్లు కొట్టడాలు, విపరీతంగా నిర్మాణాలు వచ్చాక ఏసిల అవసరం పెరిగింది. కొండమీద ఇప్పుడు ప్రతి వారికీ ఏసీ రూములు కావాలి... ఇటువంటి కార్పొరేట్ అతిథిగృహాలు వందలకొద్దీ కొండమీద వెలిశాయి. నేను వేయికాళ్ల మండపం, మాస్టరుప్లాను విషయంలో ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు విషయం కూలంకషంగా చర్చించి ఇటువంటి అతిథిగృహాల నిర్మాణం ఆపివేయాలని, వీలయినంత వరకు కొండమీద తిరుపతిలో ఎటువంటి సౌకర్యాలు చేయాలన్నది ఒక మాస్టరు ప్లానును నిపుణులతో చర్చించి, ఆ తర్వాతే వారి సూచనల మేరకు కట్టడాలు చేపట్టాలని సూచన చేయడం జరిగింది. కాని ఆ సూచనలు చదివిన వారు తక్కువ. ఆచరించినవారు లేరు. నన్ను దేవస్థానానికి సలహాదారుగా నియమించి నప్పుడు మళ్లీ సలహాలిచ్చి, ఈ విషయంలో కొత్త అతిథి గృహాలు కట్టకుండా ఆంక్ష విధించినాల అప్పటి కార్యనిర్వహణాధికారి ఎపివిఎస్ శర్మగారికి సూచించడం జరిగింది. ఆయన విషయం అర్థం చేసుకొని పాలక మండలిలో చర్చకు పెట్టినప్పుడు, పాలక మండలినుంచి వ్యతిరేకత చాలా వచ్చింది. 50 లక్షలు, కోటి రూపాయలు దానంగా ఇచ్చి, వారే కట్టిస్తామన్నా మనం అనుకూలం చేయకపోతే మేము పాలక మండలి సభ్యులుగా ఎందుకు, అధ్యక్షులుగా ఎందుకు? ససుమిరా కాదని, ఆయనను, ఆయనకు సలహా ఇచ్చిన నన్ను నిష్ఠురంగా విమర్శ చేసే దాకా వచ్చింది. ఇటువంటి సదుపాయాలు మంచి మంచి భక్తుల అలవాట్లను కూడా పాడుచేస్తాయి. సౌకర్యాలు ఉండాలి -అవసరం కాని భోగలాలసత్వం కొండమీద ఉండరాదు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఆంధ్రప్రదేశ్/జాతీయం
విశాఖపట్నం
ఆదివారం 14-1-2018

బిచ్చగాళ్ల సమాచారమిస్తే రూ.1000 నజరానా!

హైదరాబాద్: హైదరాబాద్‌లో బిచ్చగాళ్ల సమాచారం ఇస్తే రూ.1000 నజరానా ఇస్తామని జైళ్ల శాఖ డీజీ వీకే సింగ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైళ్ల శాఖ ఏర్పాటు చేసిన ఆనందాశ్రమానికి స్పందన బాగుందన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో బిచ్చాగాళ్లే కనిపించడం లేదని తెలిపారు. అందుకే రివార్డును రూ.500 నుంచి రూ.1000కి పెంచామని వివరించారు. భాగ్యనగరాన్ని యాచకులులేని నగరంగా తయారు చేయడానికి జైళ్ల శాఖ కృషి చేస్తోందని తెలిపారు.

కార్తీ చిదంబరం కార్యాలయాలపై ఈడీ దాడులు



ఢిల్లీ:

కేంద్ర మాజీ మంత్రి చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరం కార్యాలయాలపై శనివారం ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు(ఈడీ) దాడులు నిర్వహించారు. ఎయిర్‌సెల్-మాక్సిస్ మనీలాండరింగ్ కేసులో భాగం గానే ఢిల్లీ, చెన్నై ప్రాంతాల్లోని కార్తీ కార్యాలయాలపై అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. గత నెలలో కూడా ఇదే విధంగా చిదంబరం బంధువుల ఇళ్లపై ఏకకాలంలో ఈడీ దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసు విచారణలో భాగంగా ఈడీ ఎదుట హాజరుకావాల్సిందిగా కార్తీ చిదంబరానికి సమన్లు జారీ చేసిన రెండో రోజే దాడులు జరగడం గమనార్హం.

ఐఎన్‌ఎక్స్ మీడియా సంస్థలో విదేశీ పెట్టుబడు లకు అనుమతి ఇచ్చిన కేసులో ఈనెల 16న విచా రణకు హాజరు కావాలని కార్తీ చిదంబరానికి ఈడీ గురువారం సమన్లు పంపిన విషయం తెలిసిందే. 2009 ఆగస్టులో కేంద్ర ఆర్థికశాఖ మంత్రిగా ఉన్న చిదంబరం తన అధికారాలను దుర్వినియోగం చేసి ఐఎన్‌ఎక్స్ మీడియా అనే సంస్థ విదేశీ పెట్టుబడులు పొందేందుకు అనుమతి ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే కార్తీ చిదంబరం, ఐఎన్‌ఎక్స్ మీడియా సంచాలకులు పీటర్ ముఖర్జీ, ఇంద్రాణి ముఖర్జీలపై ఈడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో కార్తీ చిదంబరంపై లుక్ ఔట్ నోటీసు కూడా జారీ అయ్యింది.

భార్యను బేరం పెట్టిన ఘనుడు



కొచ్చి :

కేరళకు చెందిన 24 ఏళ్ల మహిళ నరకంలో నుంచి బయటపడింది. కట్టుకున్న భర్తే తనను తీవ్రంగా హింసించడంతోపాటు ఏకంగా ఉగ్రవాదులకు అమ్మేయాలని చేసిన కుట్రలో నుంచి తప్పించుకొని ప్రాణాలు రక్షించుకుంది. సౌదీఅరేబియాలోని జెడ్డాలో దాదాపు 80 రోజులపాటు ఓ గదిలో బందీగా ఉండి చివరకు తప్పించుకోగలిగింది. పోలీసుల వివరాల ప్రకారం మహ్మద్ రియాస్ అనే వ్యక్తి బాధితురాలు 2017లో బెంగళూరులో పనిచేస్తున్నప్పుడు ప్రేమలో పడ్డారు. అనంతరం పెళ్లి చేసుకొని సౌదీకి వెళ్లారు. అక్కడి వెళ్లాక రియాజ్ తన అసలు వ్యక్తిత్వం బయటపెట్టాడు. ప్రతి రోజు ఆమెను కొట్టడంతోపాటు లైంగిక వేధింపులు మొదలుపెట్టాడు.

అశ్లీల వీడియోలు తీయడంతోపాటు ఆమెను ఓ గదిలో బందించి సిరియాలోని ఉగ్రవాదులకు అమ్మేసే కుట్ర చేశాడు. జెడ్డాలోని ఓ ఇంట్లో బంధించి దాదాపు 80 రోజులు బయటకు వెళ్లకుండా చేశాడు. వారి కదలికలను పసిగట్టిన ఆమె ఏదోలా ఇంటికి ఫోన్ చేసి తాను బంధీగా ఉన్న ప్రాంతాన్ని ఫొటోలు తీసి పంపించింది. వాటి ద్వారా ఆమె లొకేషన్‌ను గుర్తించిన బంధువులు నేరుగా విమానం టికెట్లు బుక్ చేసి ఆన్‌లైన్‌లో పంపించారు. పొరుగువారు ఆమె ఈ విషయంలో జెడ్డాలో సహాయం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులు ఎయిర్‌పోర్ట్‌లో ఎదురుచూడగా ఓ ట్యాక్సీ సాయంతో ఆమె ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లి ఆ ఊబిలో నుంచి బయటపడింది. మొత్తం 12మందిపై పోలీసులు కేసులు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

మద్యం మత్తులో చెట్టును ఢీకొట్టి

జూబ్లీహిల్స్‌లో రోడ్డు ప్రమాదం.. ఒకరి మృతి

హైదరాబాద్ :

జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 78లో శనివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంతో ఓ కారు చెట్టును ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురిలో ఒకరు మృతిచెందగా.. మరో ఇద్దరు గాయపడ్డారు. ఇంకొకరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సంఘటనా వివరాలు ఇలా ఉన్నాయి..

నగరానికి చెందిన వివేక్‌రాజ్, పృథ్వీరాజ్, చెన్నకేశవలతో పాటు బాసర అలయ ఉద్యోగి విశ్వజిత్ కలసి శుక్రవారం రాత్రి కారులో మణికొండకు వెళ్లారు. అక్కడ మద్యం సేవించి వారు రాత్రి 2గంటల ప్రాంతంలో ఫిల్మ్‌నగర్‌లోని బాటా వద్ద టిఫిన్ చేశారు. అక్కడ నుంచి జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 78లోని వివేక్ ఇంటికి బయలు దేరారు. మరో 10 నిమిషాల్లో ఇంటికి చేరుతామన్న సమయంలో వివేక్ అతివేగంగా కారును నడిపాడు. దీంతో వాహనం అదుపుతప్పి ఫుట్‌పాత్‌ను తాకి ఆ పక్కనే ఉన్న చెట్టుకు కారు వెనుక భాగం బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో విశ్వజిత్(33) తీవ్రంగా గాయపడి కారు డోర్‌లో ఇరుక్కుపోయాడు. స్థానికులు సంఘటనా స్థలానికి



చేరుకుని 108 సమాచారం ఇచ్చారు. విశ్వజిత్‌ను అపోలో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతిచెందాడు. సంఘటనలో స్వల్పగాయాలైన చెన్నకేశవ, వివేక్‌లను 108 ద్వారా టోలీచౌక్‌లోని సన్‌షైన్ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం బర్కత్‌పురలోని సీసీషరాఫ్ ఆసుపత్రికి తరలించారు. సీట్ బెల్ట్ పెట్టుకోవడం, బెలూన్‌లు తెరచుకోవడంతో పృథ్వీరాజ్‌కు ఎలాంటి గాయాలు కాకుండా బయటపడ్డాడు. జరిగిన ఘనటపై జూబ్లీహిల్స్ ఎస్సై నాగార్జున రెడ్డి దర్యాప్తు చేపట్టారు.

కాంగ్రెస్‌కు బీజేపీ సలహా

న్యూఢిల్లీ :

సుప్రీంకోర్టు వ్యవహారంలో ఏ రాజకీయ పార్టీ జోక్యం చేసుకోవద్దని బీజేపీ హెచ్చరించింది. కాంగ్రెస్ పార్టీ ఈ అంశాన్ని రాజకీయం చేయొద్దని, ఆ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుంటే మంచిదని హితవు పలికింది. సుప్రీంకోర్టు సీనియర్ జడ్జీలు నలుగురు ప్రధాన న్యాయమూర్తిపై దిక్కార స్వరం వినిపిస్తూ మీడియా సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. దీనిపై కాంగ్రెస్ పార్టీ స్పందిస్తూ పరోక్షంగా బీజేపీపై ఆరోపణలు చేసింది. అదే సమయంలో రెండు పేజీల లేఖను విడుదల చేసి నలుగురు న్యాయమూర్తులు చేసిన ఆరోపణలపై జడ్జీలంతా కూర్చొని మాట్లాడుకొని సమస్యను పరిష్కరించుకోవాలని సూచించింది. దీనిని బీజేపీ ఖండిస్తూ 'న్యాయవ్యవస్థకు సంబంధించిన అంశాలను మనలో ఏ ఒక్కరం కూడా రాజకీయం చేయొద్దు. కాంగ్రెస్ పార్టీ ఇది మా సలహా. కాంగ్రెస్ పార్టీ కావాలని అతి చేస్తుందనే విషయాన్ని దేశ ప్రజలంతా చూస్తు న్నారు' అంటూ బీజేపీ ఓ ప్రకటన చేస్తోంది.



వేర్వేరు ఘటనల్లో 8 మంది సజీవదహనం



ఢిల్లీ:

దేశవ్యాప్తంగా రెండు వేర్వేరు చోట్లలో జరిగిన అగ్ని ప్రమాదాల్లో 8 మంది సజీవదహనమయ్యారు. గుజ రాత్‌లో చోటుచేసుకున్న ప్రమాదంలో ముగ్గురు బాలికలు ప్రాణాలు కోల్పోగా.. రాజస్థాన్‌లో జరిగిన ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే..

రాజస్థాన్‌లోని జయపురలో శనివారం ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక విద్యా నగర్‌లోని ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు సజీవదహనమయ్యారు. సమాచారమందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘట నాస్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. సిలిం డర్ పేలుడు వల్ల ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీ సులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

కాగా.. గుజరాత్‌లోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. రాజ్‌కోట్‌లోని ప్రాంస్లా గ్రామంలో శు క్రవారం రాత్రి ఓ ఆధ్యాత్మిక కార్యక్రమం జరుగు తుండగా ప్రమాదవశాత్తు ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన అధికారులు అగ్నిమాపక యంత్రాల సాయంతో మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో ముగ్గురు బాలికలు మృతి చెందగా.. మరో 15 మంది గాయపడ్డారు. ఘటన జరిగిన సమయంలో కార్యక్రమంలో పెద్దఎత్తున ఎన్నారైలు పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు. షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందని ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

గజల్ శ్రీనివాస్‌కు 18 వరకు రిమాండ్ పొడిగింపు

హైదరాబాద్ :



గజల్ శ్రీనివాస్‌కు మరోసారి కోర్టులో చుక్కెదురైంది. లైంగిక వేధింపుల కేసులో ఈనెల 12వరకు రిమాండ్ విధించడంతో...ఆయన తరపు న్యాయవాది శుక్రవారం మరోసారి బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను తిరస్కరించిన నాంపల్లి కోర్టు రిమాండ్‌ను ఈనెల 18వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.ఆయనను తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు.

జాతీయ రహదారిపై పోలీసులు తనిఖీలు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ :

జాతీయ రహదారిపై టెక్కలి నియోజక పరిధిలో సంఘవిద్రోహ శక్తులు జెలిటన్ పేలుడు పదార్థాలు అమర్చినట్లు జిల్లా ఎస్పీకి గుర్తు తెలియని వ్యక్తి ఫోన్‌లో సమాచారం అందించడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు నిమ్మాడ నుంచి టెక్కలి వరకు జాతీయ రహదారికి ఇరువైపుల క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. జిల్లాలో అధికార పార్టీకి చెందిన ఒక ప్రముఖుడ్ని టార్గెట్ చేస్తూ ఈ ప్రేలుడు పదార్థాలు అమర్చారన్న సమాచారంతో ఈ సోదాలు నిర్వహించామని పోలీసు వర్గాలు తెలిపారు. ఇదే విషయాన్ని టెక్కలి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.భవానీప్రసాద్‌తో ప్రస్తావించగా మావోయిస్టులు వారోత్సవాలు సందర్భంగా ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోవచ్చునన్న ముందోస్తు చర్యలలో భాగంగా జాతీయ రహదారిపై ఈ సోదాలు నిర్వహించామన్నారు. అలాగే సంక్రాంతి సందర్భంగా ప్రముఖులంతా స్వగ్రామాల్లోనే ఉంటారన్న నేపథ్యంలో భద్రత కల్పించనున్నామన్నారు.

బహుమతులు అందజేత



శ్రీకాకుళం/సీతంపేట, న్యూస్‌లీడర్:

యువమిత్ర యన్ జీవో ఆధ్వర్యంలో సీతంపేట మండలం పులిపుట్టి పంచాయితీ సుందర య్యగూడ గ్రామాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గులు పోటీలు నిర్వహించారు. పోటీలో విజేతలకు ప్రదమ, ద్వితీయ బహుమతులు సంస్థ ప్రతినిధులు గద్దయ్య, సుజాత అందజేసారు.

బెల్లం ఊటలు ధ్వంసం

శ్రీకాకుళం/సీతంపేట, న్యూస్‌లీడర్:

మండలంలో మండగ్రామం వద్ద నాటుసారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ అధికార్లు, సిబ్బంది దాడులు జరిపారు. సారా తయారీ కోసం సిద్ధం చేసిన 1800 లీటర్ల బెల్లం యూతలను ధ్వంసం చేశారు. డ్రమ్ములను స్వాధీనం చేసుకున్నారు. ఈదాడుల్లో పాలకొండ అశాఖ సిఐటివి ఆర్‌మూర్తి, యస్ ఐ జనార్ధనారావు, కుమార్, రవికుమార్‌తో కూడిన బృందం దాడిలో పాల్గొన్నారు.

మున్సిపల్ ఉపాధ్యాయులకు జీపీఎఫ్ నెంబర్ కేటాయించాలి

అమదాలవలస, న్యూస్‌లీడర్:

మున్సిపల్ ఉపాధ్యాయులకు జీపీఎఫ్ నెంబర్ కేటాయించాలని, మున్సిపల్ ప్రమోషన్స్ కల్పించాలని ఏపీటీఎఫ్ సీనియర్ నాయకుడు టి. అప్పయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు ఏప్రిల్ 2009లో 0/0 పద్దు ద్వారా జీతాలు చెల్లించినప్పటి నుండి, వచ్చే సుమారు 18విడతల డీఏ అరియర్లు, రెండు పీఆర్‌సీ అరియర్లు జమ చేయబడలేదని, పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అమదాలవలస మున్సిపల్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిహెచ్ అచ్యుత్‌రావు, జిల్లా ఆడిట్ కన్వీనర్ టి. సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు ఎ.వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి నిర్వహణలో జోనల్ కమిషనర్ సుభానీకి ఉత్తమ అవార్డు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:

ఈ నెల 2 నుంచి 11వ తేదీ వరకు జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలో జరిగిన 5వ విడత జన్మభూమిలో ప్రజల భాగస్వామ్యం పెద్దఎత్తున కనిపించిందని జోనల్ కమిషనర్ షేక్ సుభానీ అన్నారు. శనివారం ఉదయం ఆయన కార్యాలయంలో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో జన్మభూమి కమిటీ సభ్యులు మళ్ల సురేంద్రతో కలిసి మాట్లాడుతూ ఎమ్మెల్యే పీలా సహకారంతో జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేశామన్నారు. ఎక్కడ ఎటువంటి అల్లర్లు, గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జోన్ పరిధిలో ప్రజలంతా ఆనందంగా జన్మభూమి సభల్లో పాల్గొన్నారన్నారు. పట్టణంలో 13వ వార్డులో జరిగిన జన్మభూమి సభకు బెస్ట్ జన్మభూమి అవార్డును ప్రధాన కమిషనర్ హరినారాయణ చేతులమీదుగా అందుకోవడం జరిగిందన్నారు. అలాగే జిల్లాస్థాయిలో అన్ని జోన్లలో బెస్ట్ మున్సిపల్ టీం అవార్డు కూడా తమకే దక్కిందన్నారు. ఈ జన్మభూమిని విజయవంతం చేసిన నాయకులకు, ప్రజలకు, అన్నిశాఖల సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. జన్మభూమిలో ప్రభుత్వం నిర్దేశించిన అంశాలన్నింటినీ తుచ తప్పకుండా చేపట్టామని ఇందులో భాగంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటలవరకు జన్మభూమి వేదికవద్దనే వివిధ అర్జీలకు సంబంధించిన స్టాల్స్‌ను ఏర్పాటును ప్రతీ ఒక్కరి విన్నపాలను స్వీకరించామన్నారు. అదేవిధంగా ఆఖరిరోజున 11వ తేదీన ఆనందలహరి కార్యక్రమాన్ని మా సిబ్బంది సహకారంతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామన్నారు.



మాట్లాడుతున్న జోనల్ కమిషనర్ షేక్ సుభానీ

సంక్రాంతి వేడుకల సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ గ్రౌండ్‌లో ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ సహకారంతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడం అభినందించదగ్గ విషయమని సుభానీ అన్నారు. జన్మభూమి కమిటీ సభ్యులు మళ్ల సురేంద్ర మాట్లాడుతూ జన్మభూమి నిర్వహణలో ది బెస్ట్ అవార్డుతోపాటు జిల్లాస్థాయి అవార్డు రావడం అభినందించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ 5వ విడత జన్మభూమిలో ప్రజలు వందశాతం సంతృప్తిగా ఉన్నారని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే పీలా సొంతనిధులతో ఎన్టీఆర్ గ్రౌండ్‌లో పలుసాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేసి తెలుగుదనం ఉట్టిపడే విధంగా సంక్రాంతి ఉత్సవాలను ప్రారంభించారని సురేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారిణి నీలావతి, సిబ్బంది పాల్గొన్నారు.

కోటబొమ్మాళిలో సంక్రాంతి ముగ్గులు పోటీలు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ :

సంక్రాంతి సందర్భంగా సమరసత ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కోటబొమ్మాళి మండల మహిళ విభాగంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి రాధిక (కిష్టపురం), ద్వితీయ బహుమతి కె.గంగ (కోటబొమ్మాళి), తృతీయ బహుమతి డి.నందిని (కొత్తపేట)కు చెందిన వారికి ఎంఇఓ టి.నారాయణరావు, స్థానిక ఉపసర్పంచ్ రాంకుమార్ బహుతులు అంద జేసారు. ఈ పోటీల్లో 20 మంది బాలికలు పాల్గొనగా అందరికి కన్సోలేషన్ బహుమతి అందజేసారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మండల ధర్మ ప్రచారక్ బాదాన జనార్దనరావు, న్యాయ నిర్ణేతలుగా మెట్ట దమయంతి తదితరులు పాల్గొన్నారు.

లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్స్‌లో జిల్లా స్వచ్ఛ విజయాలు

వంద గంటల్లో 10 వేల మరుగుదొడ్ల నిర్మాణాన్ని ప్రశంసిస్తూ ప్రచురణ

విజయనగరం, న్యూస్‌లీడర్:

స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో భాగంగా గత ఏడాది మార్చి నెలలో జిల్లాలోచేపట్టిన వంద గంటల్లో పదివేల మరుగుదొడ్ల నిర్మాణం కార్యక్రమానికి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డుల్లో చోటు దక్కింది. జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేవలం వంద గంటల్లోనే పదివేల మరుగుదొడ్లను నిర్మించి రికార్డు సృష్టించడం జరిగింది. ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రజలతో ఆకాశవాణి ద్వారా నిర్వహించే మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావించడమే కాకుండా పలు జాతీయస్థాయి వెబ్‌సైట్‌లు కూడా ఈ కార్యక్రమాన్ని ప్రశంసించాయి. 2018వ సంవత్సరానికి సంబంధించి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ తాజా సంచికను జనవరి 8వ తేదీన విడుదల చేయగా అందులో విజయనగరం జిల్లాలోచేపట్టిన ఈ వినూత్న స్వచ్ఛ కార్యక్రమానికి చోటు కల్పించారు. మార్చి నెల నుండి ప్రారంభించి జిల్లాలో ముమ్మరంగా చేపడుతున్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ కార్యక్రమంలో ఇప్పటికే 78 శాతం కుటుంబాలు మరుగుదొడ్లను నిర్మించుకోవడం ద్వారా ఫిబ్రవరి 15 నాటికి సంపూర్ణ ఓ.డి.ఎఫ్. జిల్లాగా విజయనగరం రూపొందించే దిశగా జిల్లా యంత్రాంగం ముమ్మరంగా చర్యలు చేపడుతోంది. పదివేల మరుగుదొడ్ల నిర్మాణానికి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కడంపై కలెక్టర్ వివేక్ యాదవ్ సంతోషం వ్యక్తంచేశారు.

ఏనుగుల సంచారంతో భయాందోళన

శ్రీకాకుళం:

జిల్లాలోని మెలియాపుట్టి మండలం జోడూరు పంచాయతీలో ఏనుగులు భయానక వాతావరణం సృష్టించాయి. గత కొద్దిరోజులుగా గాదిలోవ గ్రామ సమీపంలోని కొండపై తిష్టవేసిన ఏనుగులు ఒక్కసారిగా గ్రామాలపై పడ్డాయి. పొలసరి, రాజాపురం గ్రామాల్లో తిష్టవేసిన ఏనుగుల గుంపు ప్రజలకు భయాందోళనలు కలిగిస్తున్నాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని జనం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నారు. గతంలో చాలాసార్లు ఏనుగులు గ్రామాలపై పడి నానా బీభత్సం సృష్టించాయిని ప్రజలు తెలిపారు. విషయాన్ని అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని ఏనుగులు గ్రామాల వైపు రాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



రోడ్డు ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం

ముంబయి:



ఛాంపియన్లు కావాలన్న వారి ఆశలు ఆవిరయ్యాయి. రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు దూసుకొచ్చి రెజ్లర్లను బలి తీసుకుంది. మహారాష్ట్రలోని సంగ్లీ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు రెజ్లర్లు సహా ఆరుగురు మృత్యు వాతపడ్డారు. రెజ్లర్లు స్థానిక పోటీలు ముగించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగ్లీలోని అవుంధ్ గ్రామంలో ఇటీవల లోకల్ రెజ్లింగ్ పోటీలు జరిగాయి. కుందల్ ప్రాంతానికి చెందిన రెజ్లర్లు ఈ పోటీలు ముగించుకుని తిరిగి వెళ్తుండగా.. రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వారు ప్రయాణిస్తున్న కారును ఎదురుగా వేగంగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఏడుగురు గాయపడ్డారు.

మృతుల్లో ఐదుగురు రెజ్లర్లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ పరారీలో ఉన్నాడని, అతడి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

అక్కడ మరుగుదొడ్లు అవసరం లేదా...?

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ :

ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని లేకుంటే సంక్షేమ పథకాలు రద్దుచేస్తామని ఊరూరా పదేపదే వత్తిడి చేస్తున్నారు కాని రైస్ మిల్లులు, గ్రానైట్ పరిశ్రమల్లో సామాజిక మరుగుదొడ్లు కానరావటం లేదని, అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ పనులు పై వచ్చిన ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్లు నిర్మించాలన్న నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని భేఖతరు చేస్తున్నారని వైకాపా జిల్లా కార్యదర్శి గురువెల్లి సూర్యప్రకాశ్ అన్నారు. ఆయన పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ గ్రామాల్లో నానాటికి క్షీణిస్తున్న పారిశుధ్యం మెరుగు పరిచేందుకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణం సామాజిక బాధ్యత అయినప్పటికీ వారితో పాటు పరిశ్రమలుపై ప్రభుత్వ కార్యాలయాలపై కూడా దృష్టి సారించాలన్నారు. కోటబొమ్మాళి మండలంలో సుమారు 30 రైస్‌మిల్లులు, 40 గ్రానైట్ పరిశ్రమలు ఉన్నాయని, వాటిలో దాదాపు 2వేలు మంది వరకు కార్మికులు పనిచేస్తున్నారని, వారందరికి మరుగుదొడ్లు సౌకర్యం లేక ఆరుబయటనే మలమూత్రవిసర్జనలు చేయవలసి వస్తుందని వ్యాఖ్యానించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో శౌచాలయాలు లేక ప్రజలు రోడ్డు పైనా కార్యాలయాల పక్కనే మూత్రవిసర్జన చేస్తున్నారన్న విషయం ప్రభుత్వం గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధికార ప్రతినిధి కాళ్ళ సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.



విలేకర్లుతో మాట్లాడుతున్న వైకాపా నాయకులు

సంస్కృతి సాంప్రదాయాల విష్టతను తెలుసుకోవాలి



సంక్రాంతి ముగ్గులను తిలకిస్తున్న జడ్పీటీసి శకుంతల

నరసన్నపేట,న్యూస్‌లీడర్-:

స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో వేడుకగా సంక్రాంతి సంబరాలు ఆనందోత్సవాల మధ్య జరిగాయి.ఈ కార్యక్రమంలో జడ్పీటీసి చింతు శకుంతల మాట్లాడుతు సంస్కృతి సాంప్రదాయాల విశిష్టత గూర్చి విద్యార్థులు పూర్వ పెద్దల నుండి తెలుసుకోవాలని శకుంతల అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, సంక్రాంతి విశిష్టతను తెలియజేసే విధంగా వివిధ పోటీలను నిర్వహించడం ద్వార విద్యార్థులు అవగాహన పెంచుకుంటారని తెలిపారు. సంక్రాంతి లక్ష్మి, గాలిపటం తయారీ, బొమ్మల కొలువు, పల్లెల్లో సంక్రాంతి, భోగి, కుండల అలంకరణ, రంగోళి ఇలా వివిధ పోటీలను నిర్వహించారు. జెడ్పిటీసి చింతు శకుంతల మన సంస్కృతి, సంప్రదాయాల వైశిష్ట్యాన్ని విద్యార్థులకు తెలియజేసే విధంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సంప్రదాయాలను నేటి యువత పాటించాలని ప్రతి కుటుంబాల్లో సంక్రాంతి పండుగను వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య భారతి కన్వీనర్ చింతు పాపారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక లీడర్

విశాఖపట్నం

ఆదివారం 14-1-2018

26నుంచి జిల్లా ఓపెన్ టెన్నిస్ పోటీలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర విభజన అనంతరం తొలిసారిగా విశాఖలో టెన్నిస్ పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.విరమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు 26నుంచి 28వరకు నగరంలో గల సెంచరీ క్లబ్, వాల్తేర్ క్లబ్ కోర్టుల్లో నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు.

వైభవంగా సీతారామచంద్ర స్వామి కల్యాణం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: శ్రీ సకనమహాలక్ష్మి అమ్మవారి దేవాస్థానంలోని దత్తత దేవలయమైన శ్రీ సీతారాచంద్ర స్వామి వారి దేవాలయంలో బహుళ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని స్వామి వారికి కల్యాణం నిర్వహించారు. ఈ కల్యాణం మహోత్సవం ప్రతీ నెల బహుళ ఏకాదశి పర్వదినంలో నిర్వహిస్తామని ఆలయ కమిటీ పేర్కొంది.అమ్మవారి దేవాస్థాన కార్యాలయంలో ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దేవస్థానంలో నిరుపయోగంగా ఉన్న 217 కేజీల వెండిని గోల్డ్ బాండ్స్ రూపంలో మార్చుటకు, ఈ ప్రగతిలో భాగంగా ఈ టిక్కెట్ సిస్టమ్‌ను దేవస్థానంలో ఏర్పాటు చేయుటకు, సీతారామచంద్ర స్వామి దేవాస్థనంలో నిర్మించబోవు ఐదోవ అంతస్థుల రాజగోపురాన్ని ఏడు అంతస్థులకు మార్పు చేయుటకు, రీడింగ్ రూమ్ వద్ద గల ఆర్చ్ గేటుకు లైటింగ్ ఏర్పాటు చేయుటకు, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించుటకుగాను తదితర అంశాలపై చర్చలు జరిపారు. ఈ సమావేశంలో ఉపకలెక్టర్ , కార్యనిర్వహణాధికారిణి ఎస్.జె. మాధవి, ధర్మకర్తల మండలి ఛైర్మన్ డబ్బ్యా భాస్కరరావు, ధర్మకర్తలు కదా భాస్కరరావు, చిప్పాద చంద్రరావు, రావి చలపతి రావు, పూన విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ అన్నదాన కార్యక్రమం



మొబైల్ సర్వీసు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్న సభ్యులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సంత్ నిరుకారీ మిషన్ సద్గురు మాతా సవేందర్ హారదేవ్‌జీ మహారాజ్ 62వ పుట్టినరోజు సందర్భంగా సంత్ నిరంకారీ మిషన్ సంస్థ సభ్యులు ఆధ్వర్యంలో మొబైల్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి విశాఖ రైల్వేస్టేషన్ వరకు మొబైల్ సర్వీసు అన్నదానం చేయడం జరిగింది. అలాగే సంస్థ సభ్యులు మాతా సవెందర్ హారదేవ్‌జీ మహారాజ్ బోధనలను వెల్లడించారు. ముందుగా మాతాజీ భక్తులందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఇలాంటి గొప్ప సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంస్థ సభ్యులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థసభ్యులు కె.వై.రాజా, సీహెచ్ రాజు, సీహెచ్ సుందర్, బి. వెంకట్రావు, ఆర్.రమణ, గోవింద్, గడ్డిపిల్లి రాము, ఎ. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కంచరపాలెంలో సంక్రాంతి ఆటల పోటీలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సంక్రాంతి పండగ సందర్భంగా కంచరపాలెం ఏరియా ఏఐడీడబ్ల్యూఏ, వీసీసీ సంఘాల ఆధ్వర్యంలో ఆటలపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏఐడీడబ్ల్యూఏ ఆల్‌ఇండియా నాయకులు ఎస్. పుణ్యవతి పాల్గొని మాట్లాడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా ఆటలపోటీలు ప్రజలకు ఎంతో వినోదాత్మకంగా, శాస్త్రీయంగా ఉంటుందన్నారు. పిల్లల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించే ఆటలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం మహిళలకు, పిల్లలకు పలు రకాల నిర్వహించి ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐడబ్ల్యూఏ నాయకులు బొట్ట ఈశ్వర రావు, బి.పద్మ, గొల్లకంచరపాలెం గ్రామ అధ్యక్షులు పి. సత్యనారాయణ, వీసీసీ నాయకులు రజని, పుష్ప, ఇతర నాయకులు, అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

31వ వార్డులో ప్రియాంకా గాంధీ జన్మదిన వేడుకలు



వృద్ధులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్‌గాంధీ కుమార్తె ప్రియాంకా గాంధీ 46వ జన్మదిన వేడులకను నగర కాంగ్రెస్ కార్యదర్శి కె గోపాల్‌రెడ్డి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 31వ వార్డు చెక్కుడురాయి భవంతి సమీపంలోని ప్రియదర్శిని వృద్ధాశ్రమం లోని వృద్ధులకు రొట్టెలు, పండ్లు ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమం లో మహిళా కాంగ్రెస్ నేతలు మధుర, ఉమా, రాజు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాదయాత్రలో పాల్గొన్న మళ్ళ



ఎన్‌పీడీ, న్యూస్‌లీడర్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర 61వ రోజుకి చేరుకుంది. చిత్తూరు జిల్లాలో అశేష జనసందోహం నడుమ ప్రజాసంకల్పయాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. శనివారం ఉదయం చంద్రగిరి నియోజకవర్గంలోని రామ చంద్రాపురం మండలం కుప్పంబాదూరు నుంచి ఆయన పాదయాత్రను ప్రారంభించారు. వైఎస్ జగన్ వెంట నడిచేందుకు భారీగా జనం తరలివచ్చారు. వారందరినీ అప్యాయంగా పలకరిస్తూ జననేత ముందుకు సాగుతున్నారు. విశాఖ నగర అధ్యక్షుడు పశ్చిమ నియోజకవర్గం వైస్సార్‌సీపీ సమన్వయకర్త మళ్ల విజయప్రసాద్ ఆయన్ని ఆప్యాయంగా పలకరించి పాదయాత్రలో పాల్గొన్నారు .తదనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు .వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మకం "సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సొంత గ్రామాలతో ప్రజలకు ఉన్న చెక్కు చెదరని ఆత్మీయతలు, అనుబంధాలకు ప్రతీక సంక్రాంతి అని ఆయన అన్నారు. సంక్రాంతి అంటేనే రైతులు, పల్లెలు ప్రతి ఒక్కరికీ గుర్తుకు రావడం సహజమని, పంటలు బాగా పండి రైతులు సంతోషంగా, ప్రతి ఒక్కరి ఇల్లు ఆనందంగా ఉండా లని వైఎస్ జగన్ ఆకాం క్షించారు. భోగి మంటలు, రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటల, గాలి పటాల సందళ్లు, పైరు పచ్చల కళకళలు సంక్రాంతి పేరు చెబితేనే అందరికీ గుర్తుకు వస్తాయని అన్నారు. అన్నపూర్ణగా పేరుగాంచిన తెలుగు నేల మీద రైతన్నలు, గ్రామీణ వృత్తులవారు సుఖ, సంతోషాలతో తులతూగాలని వైఎస్ జగన్ తన శుభాకాంక్షల సందేశంలో పేర్కొన్నారు.

కోల్‌కతా సందర్శించిన ఈఎన్‌సీ చీఫ్



విశాఖసిటీ న్యూస్ లీడర్ : తూర్పు నౌకదళ ఫాగ్ ఆఫీసగర్ కమాండ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ కరమ్‌బీర్‌సింగ్ కోల్‌కతాను సందర్శించారు. తూర్పు నౌకాదళల చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా ఆయన కోల్‌కతా వెళ్లారు. పశ్చిమ బంగా గవ్నర్ కేషినాథ్ త్రిపాఠీ ఆహ్వానం మేరుకు శుక్రవారం రాజ్ భవన్‌కు వెళ్లారు, గవర్నర్ త్రిపాఠీతో తూర్పు నౌకదళ కార్యకలాపాలపై కరమ్‌బీర్ సింగ్ సుదీర్ఘంగా చర్చించారు.

వరిష్ఠ పౌరుల పన్ను పరిమితులు పెంచండి

అమ్నెస్టీ ఇంటర్నేషనల్ సభ్యుడు కేఎల్ రావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: వరిష్ఠ పౌరుల నిత్యావసరాలను దృష్టిలో ఉంచుకొని, ఆదాయపు పన్ను పరిమితులను సవరించాలని ప్రముఖ ఆర్థిక నిపుణుడు, అమ్నెస్టీ ఇంటర్నేషనల్ సభ్యుడు కంఠంశెట్టి లక్ష్మణరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన ప్రధాని మోదీకి ఒక లేఖ రాసారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్న ప్రస్తుత తరుణంలో ఉద్యోగులు తమ రోజువారీ ఖర్చులను భరించలేని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వరిష్ఠ పౌరుల దయనీయ పరిస్థితిని అర్థం చేసుకోవాలని కోరారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని ఆదాయపు పన్ను పరిమితులను, స్లాబులను సడలించాలని కోరుతూ, కొన్ని సూచనలు చేశారు. వరిష్ఠ పౌరులను ఇంతవరకు 60-70 ఏళ్ళ మధ్య వయస్కులు, 80-90 మధ్య వయస్కులు, 90 ఏళ్ళకు పైబడినవారు అనే మూడు కేటగిరీలుగా విభజించారు. అయితే 70 - 80 ఏళ్ళ మధ్యవయస్కుల కోసం ప్రత్యేకించి ఒక గ్రూపును కేటాయించాలని లక్ష్మణరావు కోరారు. అదేవిధంగా డిపాజిట్ల పరిమితిని 1.5 లక్షల నుంచి 2.5 లక్షలకు పెంచడం ద్వారా బ్యాంకులు, పోస్టాఫీసుల్లో డిపాజిట్లు పెరుగుతాయని పేర్కొన్నారు. డిపాజిట్ల మీద వడ్డీకి ఆదాయపు పన్ను మినహాయించాలని కోరారు. ఈ విధమైన మార్పులుచేపట్టడం ద్వారా ప్రభుత్వం ఉద్యోగులు, మధ్య తరగతి వారికి ఎంతో మేటు చేసినట్లు అవుతుందని ప్రధానికి రాసిన లేఖలో కే ఎల్ రావు వివరించారు.

డాక్‌యార్డ్ అడ్మిరల్ సూపరింటెండెంట్‌గా బోస్



డాక్‌యార్డు అధికారులతో కరచలనం చేస్తున్న రియల్ అడ్మిరల్ అమిత్ బోస్

విశాఖపట్నం న్యూస్‌లీడర్ : నావల్ డాక్ యార్డు అడ్మిరల్ సూపరింటెండెంట్‌గా రియర్ అడ్మిరల్ అమిత్ బోస్ శుక్రవారం బాధ్యతలు నిర్వర్తించిన రియర్ అడ్మిరల్ నారాయణ్ ప్రసాద్ న్యూఢిల్లీలోని న్యూక్లియర్ సిస్టమ్ మెయింటెనెన్స్ అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ మెటీరియల్‌గా పదోన్నతి పొందుతూ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అమిత్ బోస్ బాధ్యతలు స్వీకరించారు. ఐఎన్ఎస్ తబార్ లో ఎలక్ట్రికల్ కమండర్‌గాను పని చేసిన అమిత్ బోస్ ముంబై డాక్‌యార్డులో ఆయుధకారాగారం విభాగం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మేనేజర్‌గా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యలయంలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. వైజాగ్ నేవేల్ డాక్‌యార్డు బాధ్యతలు చేపట్టడం గర్వంగా ఉందని అమిత్‌బోస్ అన్నారు. నారాయణ్ ప్రసాద్ నుంచి బాధ్యతలు చేపట్టిన అనంతరం డాక్ యార్డు అధికారులు సిబ్బందితో సమావేశమైన పలు అంశాలపై చర్చించారు

వికలాంగులకు దుస్తులు, మిఠాయిలు పంపిణీ



పెందుర్తి, న్యూస్‌లీడర్ : సంక్రాంతిని పురస్కరించుకుని హేపీ ఇండియా సొసైటీ 100 మంది వికలాంగులకు దుస్తులు, మిఠాయి లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ తాటిపూడి వరాహ వెంకట సత్యనారాయణ ఆర్థిక సాయంతో ఈ కార్యక్రమం చినముషిరివాడ, శాంతి నగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భార్గవి ప్రొడక్షన్ అధినేత మా సంస్కృతి కళాపరిషత్ చైర్మన్ దువ్వాడ లక్ష్మీ భార్గవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రతిఒక్కరూ సేవాకార్యక్రమంలో భాగం కావాలన్నారు. సంస్థ వ్యవస్థాపకులు తాటిపూడి వరాహ వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా 2003నుంచి వివిధ సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు తాటిపూడి శ్రీరాములు, ఎస్ఎల్‌వి.రావు, ఉప్పాద నాగతేజ, భూపతి తారకేశ్వరరావు, టి.సూర్యనారాయణ, టి.రామలక్ష్మి, కె. ఈశ్వరమ్మ, టి.గురుమూర్తి, దామోదర్, వెంకట సప్తగిరీష్, పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఓ వివేకానందుడు కావాలి

ప్రొఫెసర్ రమా ప్రసాద్

మధురవాడ, న్యూస్‌లీడర్ : జెపీ హైస్కూల్ చంద్రపాలెంలో ప్రొఫెసర్ రమాప్రసాద్ ఆదిభట్ల స్వామి వివేకానంద 155వ జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులను ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద జీవితాని ఆదర్శంగా తీసుకోవాలని, జీవితం జీవనం, వివేకం ఆనందం కావాలని ఉద్బోధించారు. 'ప్రతి ఒక్కరూ ఒక్కొక్క వివేకానందుడు కావాలని వివేకానంద జయంతి సభలో ప్రొఫెసర్ రామ్‌ప్రసాద్ తెలిపారు. అంతేకాకుండా జీవితం మేనేజర్ మెంట్ విలువల, జీవనంలో ఎదురుయ్యే అటుపోట్లను ఎలా ఎదుర్కోవాలో ఆయన విద్యార్థులకు వివరించారు గురువు ప్రాధ్యనత, పలువురు మహానుభావల జీవిత విశేషాలను ఉదాహరించారు ఆయన వివరించారు. ఇందులో 500 మంది విద్యార్థులు, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎం రాజబాబు, జయప్రద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

18నుంచి ఖాట్మండ్‌లో పీసాపోల్ చాంపియన్‌షిప్



విశాఖపట్నం, న్యూస్ లీడర్ : ఈనెల 18నుంచి 20వ తేదీ వరకు ఖాట్మండు జరగనున్న సౌత్ ఏషియన్ పీసాపోల్ చాంపియన్‌షిప్ పోటీలకు విశాఖజిల్లా పిసాపోల్ అసోసియేషన్ సంఘ సభ్యులు కె రేష్మ, పి.షణ్ముఖ్ ఎంపిక య్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినంద కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవానీ, లాలం భాస్కరావు ప్రెసిడెంట్ పి. సూర్యకరాజు, దానయ్య, పిసాపోల్ కార్యదర్శి సి. హెచ్ నాగేశ్వరావు పాల్గొన్నారు

సౌత్‌జోన్ క్రికెట్ విజేత మహాత్మ గాంధీ వర్సిటీ



బహుమతులు ప్రధానం చేస్తున్న ఏయూ రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ సౌత్ జోన్ క్రికెట్ పోటీల విజేతగా మహాత్మ గాంధీ యూనివర్సిటీ(కొట్టయాం) జట్టు నిలచింది.రఘు ఇంజనీరింగ్ కళాశాలలలో జరిగిన ఫైనల్‌లో ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం జట్టుపై మహాత్మగాంధీ వర్సిటీ జట్టు 40 పరుగుల ఆధిక్యంతో గెలుపొందింది. విన్నర్ ఎంజి వర్సిటీకి, రన్నర్ ఎస్ఆర్ఎం వర్సిటీ, మూడో స్థానంలో నిలచిన యూనివర్సిటీ ఆఫ్ కాలికట్‌లకు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు ట్రోఫీలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో సమానంగా క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడల్లో రాణించడం కంటే పాల్గొనడం ఎంతో ప్రధానమన్నారు. సమిష్టి కృషితోనే విజయం సాధ్యపడిందన్నారు. గెలవాలనే తపనను పరాజయం పరిచయం చేస్తుందన్నారు. రఘు ఇంజనీరింగ్‌రఘువిద్యాసంస్థల చైర్మన్ కలిదిండి రఘుమాట్లాడుతూ భవిష్యత్తులో అల్‌ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌ను నిర్వహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏయూ క్రీడా విభాగ సంచాల కులు పి.విజయమోహన్, ఏయూ అబ్జర్వర్ ఆచార్య ఎస్.ఎం ప్రకాష్ తది తరులు ప్రసంగించారు. ఫైనల్ పోటీలో తొలుత బ్యాటింగ్ చేసిన మహాత్మగాంధీ వర్సిటీ జట్టు 40 ఓవర్లలో 212 పరుగులు చేయగా ఎస్ఆర్ఎం వర్సిటీ జట్టు 35.3 ఓవర్లలో 172 పరుగులకు ఆలౌట్ అయ్యింది.

హోంగార్డుల సమస్యలు పరిష్కరించాలి



నిరసన తెలుపుతున్న హోంగార్డులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : హోంగార్డుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర హోంగార్డుల సంఘం ఉపాధ్యక్షుడు నైదాన రామకృష్ణయాదవ్ డిమాండ్ చేసారు. హోంగార్డుల సమస్యలపై కలెక్టరేట్ వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 13జిల్లాలకు చెందిన హోంగార్డులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ జేఏసీ ఛైర్మన్ చంద్రశేఖర్, సెక్రటరీ రఘువీర్‌కు వినతి పత్రం అందించారు. రామకృష్ణయాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు హోంగార్డులకు జీతాలు పెంచి ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలన్నారు. పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు.సుప్రీం కోర్టు ఇచ్చిన గైడ్‌లైన్స్ మేరకు పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. విధి నిర్వహణలో మరణించిన హోంగార్డులకు రూ.15లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని రాష్ట్రంలో వున్న 15వేల మంది హోంగార్డులకు ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు. సీనియారిటీ ప్రకారం కానిస్టేబుల్‌గా పదోన్నతి కల్పించి శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర హోంగార్డులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాలకు చెందిన హోంగార్డులు పాల్గొన్నారు.

బాలిక వైద్యానికి ఎమ్మెల్యే సాయం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ 20వ వార్డు శ్రీరంగపురానికి చెందిన బాలిక భూపతి షణ్ముక ప్రియ న్యు మోనియాతో బాధపడుతున్న ఆమెకు అండగా నిలిచి సకాలంలో వైద్యసేవల కోసం రెండు లక్షలు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌ను స్థానిక ప్రజలు బాలిక తల్లిదండ్రులు కొనియాడారు. తమ బిడ్డకు ప్రాణభిక్ష పెట్టిన ఎమ్మెల్యేకు అభినందనలు తెలి యజేస్తు ఆయనకు స్వీట్ తిపించారు. ఈ కార్యక్ర మంలో బర్రి కోదండం, కారే రాజేశ్వం `రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్డీఐలో యువజనోత్సవాలు



అరిలోవ, న్యూస్‌లీడర్ అరిలోవలో గల స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్‌లో యువజన సర్వీసులు, నెహ యువకేంద్రం వారి ఆధ్వర్యంలో జాతీయ యువ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి దామోదర రావు జ్యోతి ప్రజ్వలన చేసి స్వామి వివేకానందునికి ఘన నివాళి అర్పించారు. ముందుగా సభను ప్రారంభిస్తూ జిల్లా యువ సంక్షేమ అధికారి వెంకటేశ్వర రావు వివేకానందుని పుట్టినరోజును యువతకోసం ఎందుకు నిర్వహించాలో తెలియజేశారు. దామోదర రావు తన ప్రసంగంలో ప్రతి వ్యక్తి తనను తాను పూర్తిగా నమ్మి, నిబిడికృతమై వున్న శక్తిని మంచి మార్గం వైపు మళ్ళించితే ఎన్నో అదుతాలను ఆవిష్కరించవచ్చని ఎందరో మహామహుల చరితలను ఉదహరించారు. దేశ విదేశాలలో భారతీయ విశిష్టతను చాటిచెప్పిన మహనీయుడైన నరేంద్రుడు వివేకానందునిగా మారిన వైనాన్ని ఇన్స్టిట్యూట్ ఇంచార్జ్ నరసింహా దాసు వివరించారు. అతడి ధార్మికతను, అమోఘ మానవీయతను సమాజానికి అందించిన సందేశాన్ని వక్తలు చందన, రవికుమార్, శైలజ తెలియజేశారు. 2015-16 సంవత్సరానికి యువజన సేవలలో విశిష్ట కృషి చేసిన వాడనరసా పురానికి చెందిన క్లబ్‌కు రూ.25లు జిల్లా కలెక్టర్ పురస్కారాన్ని అందజేశారు. వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు.

ప్రజల అవసరాలకు అనుగుణంగా ఏటీఎంలలో నగదు వుంచాలి : సీపీఎం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ సంక్రాంతి పండగ సీజన్ కావడంతో కుటుంబ సమేతంగా కొత్త బట్టలు, ఇతర అవసరాల కోసం ప్రజలు బ్యాంకులు, ఏటీఎంలకు డబ్బులు తీసుకోవడానికి వెళ్తుంటే డబ్బులేకపోవడంతో ప్రజలు తీవ్ర నిరాశపడుతున్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకులు, ఏటీఎంల్లో నగదు అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం విశాఖ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. పండగ సీజన్ కావడంతో కుటుంబ అవసరాలు తీర్చుకోవాలంటే డబ్బులేని పరిస్థితి నేడు నెలకొన్నది. గత 20రోజుల నుండి నిధులు పంపించడంలేదని తీవ్ర ప్రచారం జరుగుతుంది. 2000, 500 నోట్ల లభ్యత కూడా తగ్గింది. కొత్తగా ముద్రిస్తున్న 200 నోట్లను లభ్యతకాకపోవడంతో ప్రజలు అనేక యిబ్బందులకు గురౌతున్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఆర్థిక అరాచకత్వం పెరిగింది. రిజర్వు బ్యాంకు నిబంధనలను తుంగలోకి తొక్కి తమ ఇష్టానుసారంగా కార్పొరేట్ శక్తులకు ఆర్థిక లబ్ధిచేకూర్చడం వలనే ఈ పరిస్థితులు దాపరించింది. కేంద్ర ప్రభుత్వం రిజర్వు బ్యాంకుపై మితిమీరిన జోక్యం వల్లే ఈ దుస్థితి ఏర్పడింది. రిలయన్స్, అదానీ కంపెనీలకు నిధుల కొరత లేదుగాని సాధారణ ప్రజలు డబ్బులు కోసం రోడ్లపై తిప్పలు పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. పట్టణాల్లో వున్న బ్యాంకు ఎకౌంట్స్‌లో మినిమమం బ్యాలెన్స్ 3వేలు, గ్రామీణ ప్రాంతంలో 2వేలు లేకపోతే బ్యాంకు చార్జీలు కట్ చేయడం దుర్మార్గం. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల అవసరాలకు అగుణంగా బ్యాంకులు, ఏటీఎంల్లో నగదు నిల్వ వుండేలా చర్యలు తీసుకోవాలని సిపియం డిమాండ్ చేస్తోంది.

ట్రంప్‌పై ఆరోపణలు నిజమేనా?





న్యూయార్క్ :
అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు సంబంధించి తాజాగా ఓ రహస్యం వెలుగులోకి వచ్చింది. ఆయనకు ఓ అశ్లీల చిత్రాల నటితోనూ శారీరక సంబంధాలు ఉన్నట్లు తెలిసింది. అయితే, అధ్యక్ష పదవిలోకి రాకముందే ఆ సంబంధం ఉందని, ఆ విషయం బయటకు తెలియకుండా ఉండేందుకు, దానిని ఎక్కడా మాట్లాడకుండా ఉండేందుకు పెద్ద మొత్తంలో ఆ నటికి సొమ్ములు ముట్టజెప్పినట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ తెలిపింది. స్టీఫానీ క్లిఫోర్డ్ అనే అమెరికన్ ఓ పోర్న్‌స్టార్. 2006లో ఆమె ఓ గోల్ఫ్ గేమ్ జరుగుతుండగా ట్రంప్‌ను కలిసింది. ఆ సమయంలోనే ట్రంప్ మూడో వివాహం (మెలానియా)ను చేసుకున్నారు. అయి నప్పటికీ తనకు పరిచయం అయిన క్లిఫోర్డ్‌తో ట్రంప్ శారీరక సంబంధం పెట్టుకున్నాడు. అయితే, ట్రంప్ అమెరికా అధ్యక్ష బరిలో దిగుతుండగా గుడ్‌మార్నింగ్ అమెరికా కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ట్రంప్‌తో తనకున్న సంబంధాలు మాట్లాడే ప్రయత్నం చేయగానే ఈ విషయం బయటకు పొక్కనీయకుండా చూసేలా మైఖెల్ కోహెన్ అనే న్యాయ వాదికి ట్రంప్ బాధ్యతలు అప్పగించాడు. దాంతో మైఖెల్ మధ్య వర్తిగా ఉండి అధ్యక్ష ఎన్నికలకు కొద్ది వారాల ముందు క్లిఫోర్డ్‌కు ఏకంగా లక్షా ముప్పైవేల డాలర్లు చెల్లించాడు. ఈ విషయం ఎట్టి పరిస్థితుల్లో బయటకు రానివ్వొద్దని ఆమె దగ్గర హామీ తీసుకున్నాడు. ఈ విషయాలన్నింటిని పూసగుచ్చినట్లుగా వాల్ స్ట్రీట్ జర్నల్ వెల్లడించింది. అయితే, వీటన్నింటిని మైఖెల్ కొట్టిపారేయగా క్లిఫోర్డ్ మాత్రం స్పందించలేదు. వైట్ హౌస్ మాత్రం ట్రంప్‌పై చేసిన తాజా ఆరోపణలు అబద్దాలని, కుట్రలని కొట్టి పారేసింది. గతంలో ట్రంప్‌పై ఇలాంటివి పలు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే.

ముంబై తీరంలో హెలికాప్టర్ అదృశ్యం

ముంబై :
ఏడుగురితో వెళ్తోన్న ఓ హెలికాప్టర్ అదృశ్యమైంది. ముంబై తీరానికి 30 నాటికల్ మైళ్ల దూరంలో ఏటీసీతో హెలికాప్టర్ సంబంధాలు తెగిపోయాయి. హెలికాప్టర్‌లో ఓఎన్జీసీ సిబ్బంది కూడా ఉన్నారు. మరింత సమాచారం ఇంకా అందాల్సి ఉంది.



రూ. 8వేల కోట్లకు వారసులు లేరు

దిల్లీ:
అన్‌క్లెయిమ్‌డ్ బ్యాంకు డిపాజిట్లు రూ.8వేల కోట్లకు చేరుకున్నట్లు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. ఆ బ్యాంకు డిపాజిట్లకు సంబంధించిన వ్యక్తులు లేదా వారసులకు సంబంధించిన వివరాలేవీ అధికారుల దగ్గర లేవు. కానీ బ్యాంకు ఖాతాదారుల డిపాజిట్లు మాత్రం రూ.8వేల కోట్లకు చేరినట్లు తేలింది. దీనికి సంబంధించిన తాజా నివేదికను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) విడుదల చేసింది. మొత్తం 2.63కోట్ల బ్యాంకు ఖాతాలకు సంబంధించిన వివరాలేమీ బ్యాంకు అధికారుల దగ్గర లేవు. కానీ వారి డిపాజిట్లు మాత్రం రూ.8,864.6కోట్లు ఉన్నాయి. 2012 నుంచి 2016 వరకు ఈ అప్రకటిత బ్యాంకు డిపాజిట్లలోని నగదు రెట్టింపయ్యింది. బ్యాంకుల్లో ఏళ్ల తరబడి డిపాజిట్లు చేసి.. వాటిని తీసుకోవడానికి ఎవరూ రాకపోవడం లేదా.. ఆ డిపాజిట్‌దారులకు సంబంధించిన పూర్తి సమాచారం లేకపోవడంతో అవి అన్‌క్లెయిమ్‌డ్ డిపాజిట్లుగా మారిపోతాయి.

అప్రకటిత బ్యాంకు ఖాతాల సంఖ్య కూడా 2012లో 1.32కోట్లు ఉండగా.. 2016 నాటికి అది రెట్టింపై 2.63కోట్లుగా చేరింది. అదే సమయంలో వారి డిపాజిట్లు కూడా రూ.3,598కోట్ల నుంచి రూ.8,864.6కోట్లకు చేరాయి. అన్‌క్లెయిమ్‌డ్ బ్యాంకు డిపాజిట్‌దారుల వివరాలను బ్యాంకు అధికారులు తమ తమ అధికారిక వెబ్‌సైట్‌లలో ఉంచాల్సిందిగా ఆర్‌బీఐ సూచించింది. ఈ జాబితాలో తప్పకుండా ఆ డిపాజిట్ చేసిన ఖాతాదారుని పూర్తి పేరు, వివరాలు పొందుపరచాల్సిందిగా ఆర్‌బీఐ సలహా ఇచ్చింది. అలా చేయడం వల్ల వారి వారసులు వివరాలను



తెలుసుకోవడం చాలా సులభమవుతోందని ఆర్‌బీఐ పేర్కొంది.

అన్‌క్లెయిమ్‌డ్ బ్యాంకు డిపాజిట్లు అత్యధికంగా ఉన్న బ్యాంకు జాబితాలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తొలి స్థానంలో నిలిచింది. దాదాపు 47 లక్షల ఇన్‌యాక్టివ్ ఖాతాల్లో మొత్తం రూ.1,036కోట్ల నగదు ఉంది. 47 లక్షల ఇన్‌యాక్టివ్ బ్యాంకు ఖాతాల్లో రూ.995కోట్ల నగదు ఉండి కెనరా బ్యాంకు తర్వాతి స్థానంలో ఉంది. ఇక పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో 23లక్షల ఇన్‌యాక్టివ్ ఖాతాలుండగా.. అందులో రూ.829కోట్లు మూలుగుతున్నాయి. మరోవైపు ఈ డిపాజిట్లపై బ్యాంకు ఇచ్చే వడ్డీతో ఆ నగదు మరింత పెరుగుతూ వస్తోంది.

ముంబయి వీధుల్లో చిరుత



ముంబయి:
బాలీవుడ్ నటి హేమమాలిని నివసించే వీధిలో చిరుత సంచారం తీవ్ర కలకలం రేపింది. గురువారం తెల్లవారుజామున ఆమె ఉండే వీధిలో చిరుత సంచరించిన దృశ్యాలు అక్కడి సీసీటీవీ కెమెరాలో రికార్డయ్యాయి. చిరుతను చూసిన వెంటనే అక్కడ వీధుల్లో ఉన్న గార్డు దాని వెంట పరిగెత్తాడు. ఆ ప్రాంతంలో ఎవరికీ ఎటువంటి హాని చేయకుండా కొద్దిసేపటికే అది అక్కడి నుంచి వెళ్లిపోయింది. దగ్గర్లోని అటవీ ప్రాంతం నుంచి చిరుత వచ్చినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. దాన్ని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నామని అటవీ రేంజ్ అధికారి సంతోష్ కంక్ వెల్లడించారు. స్థానికులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అయితే.. యశోధామ్ హిల్ ప్రాంతంలోకి చిరుత రావడం ఇదే మొదటి సారి కాదు.

గతంలో ఏకంగా హేమమాలిని బంగ్లాలోకి చిరుత ప్రవేశించి అందరినీ భయభ్రాంతులకు గురి చేసింది. అటవీ శాఖ అధికారులు వచ్చే సమయానికి అది అక్కడి నుంచి పారిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. నెల రోజుల క్రితం కూడా ఆ ప్రాంతంలో చిరుత సంచరించినట్లు స్థానిక వ్యక్తి స్వదేశ్ ఖితవత్ తెలిపారు. దీనిపై స్థానికులు పలుమార్లు అటవీశాఖ అధికారులకు ఫిర్యాదులు చేశారు. చిరుతలు అడవి నుంచి తప్పిపోయి.. ఇలా జనావాసాల్లోకి వస్తున్నాయని, కనిపిస్తే తమకు ఫోన్ చేయాల్సిందిగా అధికారులు స్థానికులను కోరారు. వాటిని ఎంతమాత్రం రెచ్చగొట్టే పనులు చేయొద్దని అలా చేస్తే అవి మీద దాడి చేసే అవకాశం ఉందని జాగ్రత్త వహించాలని సూచించారు.

చైనాతో ఏ క్షణంలోనైనా ముప్పే



ఇప్పటిదాకా పాకిస్థాన్ పైనే దృష్టి సారించామని, ఇకపై చైనా సరిహద్దులపై కన్నేయాల్సిన సమయం ఆసన్నమైందని ఇండియన్ ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్ అన్నారు. మన పొరుగు దేశాలను మచ్చిక చేసుకుని, మనకు ఇబ్బందులను కలిగించేందుకు చైనా కుట్రలకు పాల్పడుతోందని ఆయన తెలిపారు. పొరుగు దేశాలతో సంబంధాలను మెరుగు పరుచుకోవాలని చెప్పారు. సరిహద్దుల్లో దూకుడు పెంచుతూ, భారత్ పై ఒత్తిడి పెంచేందుకు చైనా యత్నిస్తోందని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో, చైనా సరిహద్దులపై దృష్టి సారించాలని, ఉత్తర ప్రాంతంలో మిలిటరీకి సంబంధించిన మౌలిక వసతుల కల్పనలో వేగం పెంచాలని అన్నారు. చైనా మిలిటరీ నుంచి మనకు ఏ క్షణంలోనైనా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని చెప్పారు. చైనా ఎలాంటి చర్యలకు దిగినా సమర్థవంతంగా తిప్పికొట్టే సత్తా మన సైన్యానికి ఉందని అన్నారు. ఉత్తర డోక్లాంలో చైనా తన సైన్యాన్ని మోహరిస్తోందని ఆర్మీ చీఫ్ తెలిపారు. శీతాకాలం ముగిసిన వెంటనే, సరిహద్దుల్లోని కేంద్రాల్లో కూడా చైనా బలగాలు మోహరించే అవకాశం ఉందని అన్నారు. దీనికి అనుగుణంగానే భారత బలగాలను కూడా మోహరింపజేస్తామని చెప్పారు. భారత భూభాగంలోకి చైనా సైన్యం చొచ్చుకొచ్చేందుకు యత్నిస్తే... సరైన సమాధానం ఇస్తామని తెలిపారు. నేపాల్, మయన్మార్, భూటాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గనిస్తాన్ దేశాలతో సంప్రదింపులను కొనసాగిస్తూ, చైనాతో అనుసరించాల్సిన వ్యూహంపై దృష్టిని సారించాలని అన్నారు. భారత్ కు దూరంగా ఈ దేశాలు వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు.

బిట్ కాయిన్‌కు పోటీగా జియో కాయిన్..?



టెలికాం రంగంలోకి సంచలనంలా దూసుకు వచ్చిన జియో ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఆఫర్లను ప్రవేశపెడుతూ వినియోగదారులను ఆకర్షిస్తానే ఉంది. దీంతో ఇతర టెలికాం కంపెనీలకు కంటి మీద కునుకు ఉండడం లేదు. అయితే టెలికాం రంగంలో ప్రగతి పథంలో దూసుకు పోతున్న జియో ఇకపై క్రిప్టో కరెన్సీ రంగంలోకి అడుగు పెట్టనుందని తెలిసింది. బిట్ కాయిన్ తరహాలో 'జియో కాయిన్'ను రిలయన్స్ ప్రవేశపెట్టనుందని సమాచారం. గత కొన్ని నెలలుగా స్టాక్ మార్కెట్‌లో బిట్ కాయిన్ సృష్టిస్తున్న సంచలనాలు అందరికీ తెలిసిందే. ఎప్పటికప్పుడు మార్కెట్‌లో ఈ కాయిన్ అత్యధిక ధర పలుకుతూ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తూ వస్తున్నది కూడా. అయితే ఇకపై దీనికి పోటీగా కొత్త క్రిప్టో కరెన్సీ వస్తున్నట్లు తెలిసింది. టెలికాం సంస్థ జియో త్వరలో జియో కాయిన్ పేరిట కొత్త క్రిప్టో కరెన్సీని అందుబాటులోకి తేనున్నదట. కాగా దీనికి ముఖేష్ అంబానీ పెద్ద కుమారుడు ఆకాశ్ అంబానీ సారథ్యం వహిస్తాడని సమాచారం. ఈ క్రమం లోనే జియో కాయిన్‌కు అవసరమయ్యే టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్, దాని నిర్వహణ వంటి పనుల నిమిత్తం 50 మంది అత్యుత్తమమైన యువ సాంకేతిక నిపుణులను జియోలోకి తీసుకోనున్నారట. జియో కాయిన్ ప్రాజెక్టులో చేరనున్న ఐటీ నిపుణులు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, స్మార్ట్ కాంట్రాక్టులు, సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్ లాజిస్టిక్స్ వంటి అంశాలకు చెందిన అప్లికేషన్లను డెవలప్ చేస్తారని తెలిసింది. ఇక దీంతోపాటు బిట్ కాయిన్‌లో ఉన్న తరహాలోనే జియో కాయిన్‌లోనూ బ్లాక్ చెయిన్‌ను ఒక డిజిటల్ లెడ్జర్‌లా సమాచారాన్ని పొందు పరచడానికి ఉపయోగించనున్నారట. దీని వల్ల ఇందులో ఉండే సమాచారాన్ని దొంగిలించడం, కాపీ చేయడం కుదరదని తెలిసింది.

హెచ్‌సీఏపై నిప్పులు చెరిగిన అజారుద్దీన్

హైదరాబాద్ :
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)పై టీమిండియా మాజీ కెప్టెన్ అజారుద్దీన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. లోధా సిఫార్సులను హెచ్‌సీఏ అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. హెచ్‌సీఏ పాలకవర్గం ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని అజారుద్దీన్ విమర్శించారు. ఆయన శనివార మిక్కడ మీడియా సమావేశంతో మాట్లాడుతూ...' నేను రాజకీయంగా ఉత్తరప్రదేశ్ నుంచి పోటీ చేశానని క్రికెటర్‌గా యూపీ నుంచి రిజిస్టర్ ఎలా చేసుకుంటాను.

హెచ్‌సీఏ అందరిని పక్షపాత పట్టిస్తోంది. గ్రామీణ క్రీడాకారులకు అవకాశం ఇవ్వడం లేదు. జిల్లా, రూరల్ ప్రాంతాల నుంచి కూడా మంచి క్రీడాకారులు ఉన్నారు. హెచ్‌సీఏ నిర్వహించే టీ20 లీగ్ అంతా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతోంది. ఆ లీగ్‌కు వివేక్ తన తండ్రి పేరు పెట్టడంపై అందరి ఆమోదం తీసుకోలేదు. హెచ్‌సీఏ లోగోతో వివేక్ తండ్రి వెంకటస్వామి పేరుతో టీ20 లీగ్ నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమే. ఇక బీసీసీఐ నుంచి నాకు క్లియరెన్స్ రాలేదని ఆరోపించారు. కానీ నాకు హైకోర్టు క్లీన్‌చిట్ ఇచ్చింది. దీనిపై నేను బీసీసీఐకి నివేదిక పంపాను. కోర్టు ఆదేశాలను బయటకు రానీయకుండా హెచ్‌సీఏ అధ్యక్షుడు వివేక్ తప్పు చేశారు. చదువుకున్న వ్యక్తులు ఇలా ప్రవర్తించడం బాధాకరం. దీనిపై నేను చట్టపరంగా ముందుకు వెళతా. నాకు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్‌తో ఎలాంటి సంబంధం లేదు. అయితే నన్ను ఓ సెలబ్రిటీగా అందరూ ఆహ్వానిస్తారు' అని తెలిపారు.



మాల్యాకు ఏప్రిల్ 2 వరకు బెయిల్ మంజూరు

లండన్:
రుణాల ఎగవేత, మోసం కేసుల్లో నిందితుడు, బ్రిటన్‌కు పరారైన వ్యాపారవేత్త విజయ్ మాల్యాకు లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ మేజిస్ట్రేట్స్ కోర్టు జడ్జి ఏప్రిల్ 2వ తేదీ వరకు బెయిల్ మంజూరు చేశారు. నిందితుడిని భారత్‌కు అప్పగించే విషయమై కొనసాగుతున్న విచారణలో గురువారం డిఫెన్స్ న్యాయవాది వాదనలను పూర్తి చేయాల్సి ఉంది. కానీ అవి ముగియకపోవటంతో విచారణ వాయిదాపడింది. తదుపరి విచారణ తేదీ ఖరారు కాలేదు. నిందితుడి అప్పగింతకు భారత ప్రభుత్వం సమర్పించిన సాక్ష్యాలపై డిఫెన్స్ న్యాయవాది వాదనలు ముగిసిన తర్వాత భారత ప్రభుత్వం తరఫున 'ద క్రౌన్ ప్రాసిక్యూషన్ సర్వీస్' (సీపీఎస్) వాదనలను వినిపించాల్సి ఉంది. మరో



మూడు వారాల్లో ఈ ప్రక్రియ పూర్తి కావచ్చని భావిస్తున్నారు. 2017 ఏప్రిల్‌లో స్కాట్‌ల్యాండ్ యార్డ్ పోలీసులు మాల్యాను అరెస్టు చేయగా ప్రస్తుతం ఆయన 6.5లక్షల పౌండ్ల పూచీకత్తు సమర్పించి బెయిల్ పొందారు. తాజాగా ఈ బెయిలును జడ్జి పొడిగించారు.

ద్రవ్యోల్బణం జనవరిలో తగ్గుతుందట



దిల్లీ: ఆహార పదార్థాలు, కూరగాయలు ప్రియం కావడంతో డిసెంబరు నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం భారీగా పెరిగింది. గత నెలలో వినియోగ వస్తు ధరల సూచీ(సీపీఐ) 5.21శాతానికి చేరింది. దీంతో వచ్చే సమీక్షలో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక వడ్డీ రేట్లను తగ్గించే అవకాశాలు పూర్తిగా సన్నగిల్లాయని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ద్రవ్యోల్బణంపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సానుకూలంగా స్పందించింది.

జనవరి నెలలో ద్రవ్యోల్బణం తగ్గే అవకాశం ఉందని ఎస్‌బీఐ అంచనా వేస్తోంది. ఈ మేరకు ఎస్‌బీఐకి చెందిన ఎకనమిక్ రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ తయారుచేసిన నివేదికలో పేర్కొంది. 'మా అంచనాలకు తగ్గట్టే రీటైల్ ద్రవ్యోల్బణం 2017 డిసెంబరు నెలలో 17 నెలల గరిష్ఠానికి చేరి 5.21శాతంగా ఉంది. నవంబరులో ఇది 4.88శాతం మాత్రమే. అయితే దీని గురించి ఆందోళన పడాల్సిన అవసరం లేదు. ఒకరకంగా చెప్పాలంటే ద్రవ్యోల్బణం నెలవారీ పెరుగుదల గతంతో పోలిస్తే తగ్గింది. జనవరిలో కూరగాయల ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. దీంతో ఈ నెలలో రీటైల్ ద్రవ్యోల్బణం డిసెంబరు కంటే తగ్గే అవకాశం ఉందని అంచనా' అని ఆ నివేదికలో పేర్కొన్నారు. అయితే జనవరి తర్వాత నుంచి జూన్ వరకు మాత్రం కాస్త ఎక్కువగానే ఉండే అవకాశమున్నట్లు ఎస్‌బీఐ అభిప్రాయ పడుతోంది.

ఈ సమయంలో సగటున ద్రవ్యోల్బణం 5.5శాతం ఉండనున్నట్లు అంచనా వేస్తోంది. అయితే జులై తర్వాత నుంచి డిసెంబరు వరకు మాత్రం మళ్లీ తగ్గుముఖం పట్టి 4శాతం కిందకు చేరే అవకాశమున్నట్లు తెలిపింది. కేంద్ర గణక కార్యాలయం విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం 4.96% పెరిగింది. డిసెంబరులో ఇది 4.42 శాతం తగ్గింది. గుడ్లు, కూరగాయలు, పండ్ల ధరల్లో పెరుగుదల ఉండగా, పప్పులు, తృణ ధాన్యాల ద్రవ్యోల్బణం రేటు తగ్గింది.

థండర్ బోల్ట్ దెబ్బకు కుప్పకూలిన పాకిస్తాన్



డునెడిన్ :
న్యూజిలాండ్ స్పీడ్‌స్టర్ ట్రెంట్ బోల్ట్ ధాటికి విలవిలలాడిన పాకిస్తాన్.. 0-3 తేడాతో సిరీస్‌ను సమర్పించుకుంది. శనివారం డునెడిన్ వేదికగా జరిగిన మూడో వన్డేలో కివీస్ విసిరిన 258 పరుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ఆడిన పాక్.. ఏ దశలోనూ పోటీ ఇవ్వలేక 74 పరుగులకే కుప్పకూలింది. తద్వారా వన్డే చరిత్రలో పాక్ తన రెండో అత్యల్ప స్కోరును సమం చేసింది. 1992 ఇంగ్లాండ్‌తో జరిగిన ఓ మ్యాచ్‌లో పాక్ 74కే ఆలౌటైంది. ఇక 1993లో విండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో 43 పరుగులు.. వన్డే చరిత్రలో పాక్ అత్యల్ప స్కోరుగా రికార్డయింది.

థండర్ బోల్ట్ : వన్డే సిరీస్‌లో దారుణంగా విఫలమైన పాక్ కనీసం మూడో మ్యాచ్‌లోనైనా పరువునిలబెట్టుకోవాలనుకుంది. 258 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన పాక్‌ను.. బోల్ట్ మట్టికరిపించాడు. మొదటి స్పెల్‌లోనే ముగ్గురు టాప్‌ఆర్డర్ బ్యాట్స్‌మన్లను పెవీలియన్‌కు పంపాడు. ఒక దశలో పాక్ కేవలం 16 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. టాప్ ఆర్డర్ బ్యాట్సమన్లలో ఏ ఒక్కరూ రెండంకెల స్కోరు సాధించలేదు. నాలుగోడౌన్‌లో బ్యాటింగ్‌కు దిగిన కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్(14)దే వ్యక్తిగతంగా అత్యుత్తమ స్కోరు. కేవలం 27.2 ఓవర్లు ఆడిన పాక్ 74 పరు గులకు ఆలౌట్అయి.. 183 పరుగుల తేడాతో ఓడిపో యింది. 7.2 ఓవర్లేసిన బోల్ట్ 17 పరుగులిచ్చి 5 వికెట్లను ఖాతాలో వేసుకున్నాడు. ఫెర్గ్యూసన్, మున్రోలు చెరో రెండు వికెట్లు పడగొట్టారు. టాస్ నెగ్గిన న్యూజిలాండ్ తొలుత బ్యాటింగ్‌కు దిగి.. నిర్ణీత 50 ఓవర్లలో 257 పరుగులు చేసింది. కెప్టెన్ కేన్ విలియమ్స్ 73, రాస్‌టేలర్ 52 పరుగులతో రాణించారు. ఓపెనర్ మార్టిన్ గప్టిల్ 45 పరుగులు, మిడిలార్డర్‌లో వచ్చిన లాథమ్ 35 పరుగులు సాధించారు. పాక్ బౌలర్లలో రయీస్, హసన్ అలీలు చెరో 3 వికెట్లు పడగొట్టగా, షదాబ్ 2, అష్రాఫ్ ఒక వికెట్ నేలకూల్చారు.





వీ మ్యాక్స్-1		గ్యాంగ్
వీ మ్యాక్స్-2		జై సింహా
వీ మ్యాక్స్-3		ఒక్కక్షణం
లీలామహల్	(2562480)	జై సింహా
శ్రీకన్య	(2720709)	జై సింహా
శ్రీరామ		2 కంట్రీస్
మెలోడి	(2565994)	హలో
సంగం	(2747150)	అజ్ఞాతవాసి
శరత్	(2747151)	రంగుల రాట్నం
జగదాంబ	(2564796)	అజ్ఞాతవాసి
రమాదేవి	(2564796)	మిడిల్ క్లాస్ అబ్బాయి, అజ్ఞాతవాసి
శారద	(2564796)	జై సింహా
జ్యోతి	(2788788)	2 కంట్రీస్
కిన్నెర	(6525600)	జై సింహా

ఏ హాల్లో ఏ సినిమా

కామేశ్వరి	(6525600)	గ్యాంగ్
శ్రీకాంతి	(6641030)	ఇది మా ప్రేమకథ
శ్రీ వెంకటేశ్వర	(2565566)	రంగుల రాట్నం
వెంకటేశ్వర	(2565566)	జై సింహా
గోకుల్	(2562482)	అజ్ఞాతవాసి
పరమేశ్వరి	(2558186)	మిడిల్ క్లాస్ అబ్బాయి
ఊర్వశి	(6060999)	జై సింహా
శ్రీలక్ష్మీనరసింహా	(104ఏరియా)	గ్యాంగ్
శ్రీలక్ష్మీనరసింహా(మిని)	(104ఏరియా)	అజ్ఞాతవాసి
సుకన్య (గోపాలపట్నం)	(2520994)	రంగుల రాట్నం
సౌజన్య (గోపాలపట్నం)	(2520994)	జై సింహా
నరసింహా	(2520974)	నీ ప్రేమ నా ప్రాణం
శ్రీ నరసింహా	(2520974)	జై సింహా
శంకర		మిడిల్ క్లాస్ అబ్బాయి
సత్యం		ఒక్క క్షణం
మౌర్య		జై సింహా
దుర్గా (మధురవాడ)	(2529966)	జై సింహా
తాతా	(తగరపువలస)	మిడిల్ క్లాస్ అబ్బాయి
సప్తగిరి	(తగరపువలస)	మిడిల్ క్లాస్ అబ్బాయి

గాజువాక ఏరియా

కన్య		అజ్ఞాతవాసి
శ్రీకన్య స్క్రీన్	(2517976)	అజ్ఞాతవాసి
శ్రీకన్య హెవెన్		గ్యాంగ్
మినీ మోహిని		హలో
మోహిని(70 ఎంఎం)	(2517575)	సప్తగిరి ఎల్ఎల్‌బి
మోహిని(35ఎంఎం)	(2517575)	ప్రేమిక
లక్ష్మి	(2517034)	రంగుల రాట్నం
లక్ష్మీకాంత్	(2517034)	జై సింహా
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం)	(2587445)	2 కంట్రీస్
అరుణ (పెదగంట్యాడ)		జై సింహా
లిఖిత (శ్రీహరిపురం)		మిడిల్ క్లాస్ అబ్బాయి
విశేష్		జై సింహా
బాలాజీ డ్రైవిన్ (షీలానగర్)		జై సింహా
బాలాజీ స్క్రీన్ 2		జై సింహా
బాలాజీ స్క్రీన్ 3		రంగుల రాట్నం

అనకాపల్లి

షిర్డిసాయి	(324333)	అజ్ఞాతవాసి
పర్తిసాయి	(324333)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీసత్య	(222335)	నెపోలియన్
రాజా		జై సింహా
సత్యనారాయణ		అజ్ఞాతవాసి
సత్యనారాయణ స్క్రీన్ 2		జై సింహా
వెంకటేశ్వర (రామకృష్ణ)		రంగుల రాట్నం
రామచంద్ర		అజ్ఞాతవాసి

ట్రంప్ ఆరోగ్యం భేషుగ్గా ఉంది

వాషింగ్టన్:



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యం భేషుగ్గా ఉందని ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ అన్నారు. అధ్యక్షుడిగా ట్రంప్ ఏడాది పూర్తి చేసుకున్న నేపథ్యంలో నేడు ఆయనకు వైద్యపరీక్షలు నిర్వహించారు. వాల్టర్ రీడ్ నేషనల్ మిలిటరీ మెడికల్ సెంటర్‌లో డాక్టర్ రోనీ జాక్సన్ నేతృత్వంలో కొన్ని గంటల పాటు ఈ పరీక్షలు జరిగాయి. బీపీ, కొలెస్ట్రాల్, బ్లడ్ షుగర్, గుండె స్పందన, బరువు వంటి పరీక్షలు చేశారు. పరీక్షల అనంతరం డాక్టర్ రోనీ జాక్సన్ కొద్ది సేపు మీడియాతో మాట్లాడారు. ట్రంప్ చక్కగా ఆరోగ్యంగా ఉన్నారని రోనీ అన్నారు. ట్రంప్ ఆరోగ్యస్థితిపై పూర్తి నివేదికను జనవరి 16న మీడియాకు వెల్లడించనున్నారు. గత మూడు ప్రభుత్వాల సమయంలోనూ డాక్టర్ రోనీనే అధ్యక్షుడికి ఫిజీషియన్‌గా ఉన్నారు. సాధారణంగా ప్రతి అధ్యక్షుడికి రొటీన్ హెల్త్ పరీక్షలు నిర్వహిస్తుంటారు. అయితే ఇటీవల కొందరు ఆయన మానసి కస్థితిపై అనుమానాలు వ్యక్తంచేశారు. ఆయన చేస్తున్న వ్యాఖ్యలు, ప్రవర్తి స్తున్న తీరును చూస్తుంటే ఆయన మానసికంగా ఫిట్‌గా లేరంటూ ఎద్దేవా చేశారు. దీంతో ఆగ్రహించిన ట్రంప్ తనను తాను చాలా తెలివైన వ్యక్తినని, స్మార్ట్ అని ట్విటర్‌లో పేర్కొన్నారు. అయితే ఈ రోజు జరిగిన వైద్య పరీక్షల్లో ట్రంప్ మెంటల్ ఫిట్‌నెస్ టెస్ట్ లేదని ఇప్పటికే వైట్‌హౌస్ వెల్లడించింది.

సంచలన వార్తా పత్రిక
లీడర్
8
విశాఖపట్నం
ఆదివారం 14-1-2018

ఇగ్నో రిజిస్ట్రార్‌గా తెలుగు వ్యక్తి



విజయవాడ: ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో), న్యూడిల్లీ లో ప్రాంతీయ సేవల సంచాలకులుగా విధులు నిర్వహిస్తోన్న ఆచార్య . వి. వేణుగోపాల రెడ్డి ఇగ్నో విద్యార్థి మూల్యాంకన విభాగానికి రిజిస్ట్రారుగా అదనపు బాధ్యతలతో నియమితులయ్యారు. దేశవ్యాప్తంగా ఇగ్నో లో చేరే లక్షలాది మంది విద్యార్ధుల పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం, ప్రాజెక్టుల మూల్యాంకనం, డిగ్రీ సర్టిఫికెట్ల జారీ, స్నాతకోత్సవాల నిర్వహణ వంటి అనేక ముఖ్య బాధ్యతలు ఈ విభాగం ద్వారా నిర్వహించబడతాయి. ఇటువంటి అధిక ప్రాధాన్యత కల్గిన విభాగానికి ఒక తెలుగు వ్యక్తి తొలిసారి రిజిస్ట్రారుగా నియమితులవ్వడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమయ్యింది. తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి వాణిజ్య శాస్త్రంలో డాక్టరేటు పొందిన ఈయన ఇగ్నో లో మొదట అధ్యాపకుడిగా చేరి తరువాత దేశవ్యాప్తంగా ఉన్న అనేక ప్రాంతీయ కేంద్రాలకు సంచాలకుడిగా బాధ్యతలు నిర్వర్తించారు.

ఇగ్నో లో ప్రారంభమైన పరిశోధనా విభాగానికి తొలి సంచాలకుడిగా బాధ్యతలు నిర్వహించి ఇగ్నో ప్రస్తుతం అందిస్తోన్న అనేక పరిశోధన కోర్సులకు రూపకల్పన చేసారు. ఈయన చొరవతో ఉభయ తెలుగు రాష్ట్రాలలోని మూడు ప్రాంతీయ కేంద్రాల పరిధిలో ముప్ఫైకి పైగా అధ్యయన కేంద్రాలు ఏర్పాటై వినూత్నమైన ఎన్నో కోర్సులు తెలుగు విద్యార్ధులకి అందుబాటులోకి వచ్చాయి.

ఫిబ్రవరి 18న వైజాగ్ డాగ్‌షో

వివరాలు వెల్లడించిన స్వాతి కృష్ణారెడ్డి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: వైజాగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 18న అతిపెద్ద డాగ్‌షోను స్వాతి ప్రమోటర్స్ సౌజన్యంతో నిర్వహిస్తునట్లుగా ఆ సంస్థ ఛైర్మన్ స్వాతి కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం సంస్థ సీతమ్మధార కార్యాలయశాఖలో సంబంధిత గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళితో పాటు మమేకయిపోయిన డాగ్‌షోకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. నమ్మకానికి, విశ్వాసానికి శునకజాతికి మించినది వేరొకటి లేదన్నారు. ... ప్రతి ఇంటిలో పెరుగుతున్న వాటి సంఖ్యే చెపుతుందన్నారు. మరొక అడుగు ముందుకు వేసి వాటికి తగిన శిక్షణ ఇచ్చి అటు విశ్వాసం ఇటు భద్రత నేపథ్యంలో డాగ్‌లను పెంచుతున్న వారు ప్రపంచంలో లెక్కకు మించి ఉన్నారని గుర్తుచేశారు. పోలీస్ వ్యవస్త సయితం నేరస్తులజాడ తెలుసుకోవడానికి శునకరాజులు వహిస్తున్న పాత్ర అందరికీ తెలిసేదన్నారు. విశాఖపట్నంలో ఎంవిపి కాలనీ అల్వార్‌దాశ్ మైదానంలో నిర్వహించే డాగ్‌షో, స్మార్ట్‌సిటీలోనే ప్రత్యేకంగా నిలుస్తుందని ఆయన భావించారు. ఈ గోడపత్రిక ఆవిష్కఅన కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వి పెదసోములు, సెక్రటరీ ఎంఎం భాషా, జాయింట్ సెక్రటరీ జి రాధాకృష్ణ, ట్రెజరర్ ఎఎస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కాజల్ ఆలోచనవల్లే అవకాశాలు

సౌత్ లో స్టార్ హీరోయిన్ గా నిలదొక్కుకోవడం అంటే చాలా కష్టమైన పని. అసలే కాంపిటీషన్ చాలా ఎక్కువైపోయింది. దీంతో సీనియర్ హీరోయిన్స్ కొంచెం భయపడుతున్నారు. కానీ ఎవరు ఎలా ఉన్నా కూడా కాజల్ మాత్రం గత కొన్నేళ్లుగా రిజల్ట్‌తో సంబంధం లేకుండా సినిమాలను చేస్తోంది. అమ్మడు ప్రస్తుతం సౌత్ స్టార్ హీరోలందరిని కవర్ చేసేసింది. మెగా యువ హీరోలతో ఆడిపాడిన చాలా ఏళ్ల తరువాత మెగా బ్రదర్స్‌ని కవర్ చేసేసింది. సీనియర్ జూనియర్ అని ఏ మాత్రం తేడా లేకుండా ఈ భామ జోడి కట్టింది అంటే అర్థం చేసుకోవచ్చు మేడం గారి రేంజ్ ఏ లెవెల్లో ఉందో. ఇక కాజల్ చేతిలో ప్రస్తుతం సినిమాలు చాలానే ఉన్నాయి. కళ్యాణ్ రామ్ ఎమ్ ఎల్ ఏ సినిమాతో పాటు కోలీవుడ్ పారిస్ పారిస్ సినిమా లో కూడా నటిస్తోంది. ఆ సినిమా బాలీవుడ్ క్వీన్ చిత్రానికి రీమేక్. అయితే కాజల్ మొన్నటి వరకు సినిమా ఏదైనా సరే రెమ్యునరేషన్‌లో తేడా రానిచ్చేది కాదు. కానీ ఇప్పుడు ఆ విషయంలో కొంచెం తగ్గింది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832

సంచలన వార్తాపత్రిక లీడర్ అనకాపల్లి
విశాఖపట్నం
ఆదివారం 14-1-2018
9

నిబంధనలకు విరుద్ధంగా జన్మభూమి - మా ఊరు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
ఐదవ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నియమనిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారని ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయమై మహాత్ముని విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామసభలకు విద్యార్థులను ఉపయోగించి వారిచేత వెట్టీచాకిరి చేయించి నిబంధనలు అతిక్రమించారన్నారు. ఈ కార్యక్రమంలో మళ్ల చక్రవర్తి, కొవ్వాడ వాసు తదితరులు పాల్గొన్నారు.

జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఆదరించాలి

ఎలమంచిలి, న్యూస్‌లీడర్:
మనకి ప్రత్యేక్ష దేవమైన మానవ జన్మకు మనుగడ కల్పించిన మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరువరాదని సీనియర్ సిటిజన్ శ్యామ్‌ప్రసాద్ అన్నారు. శనివారం ఎలమంచిలి పట్టణంలో శ్రీగౌరీ పబ్లిక్ స్కూలు పూర్వపు విద్యార్థుల కలయిక సమావేశం స్కూలు ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యాలయం స్థాపించి 25 సంవత్సరాలు గడిచినా ఇందులో చదివి ఉన్నత స్థానంలో ఉన్నవారి కలయిక చాలా ఆనందంగా ఉందన్నారు. ఇలా చేయడం సమాజంలో ఐక్యతాభావం పెంపొందుతుందన్నారు. అయితే ఎదిగిన ప్రతీ వ్యక్తి తన కన్న తల్లిదండ్రులను వృద్ధాప్యానికి వచ్చాక ఆలనా పాలనా బాధ్యతలు వహించి మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణాన్ని తీర్చుకోవాలన్నారు. నేటి సమాజంలో వృద్ధాప్యానికి వచ్చిన తల్లిదండ్రుల మనుగడ ప్రశ్నార్థకమై వృద్ధాశ్రమాలలో ఎంతో మంది వృద్ధులు సేవలు అందుకుంటున్నారని, ఇటువంటి పరిస్థితులు రాకుండా ప్రతీ ఒక్కరు తల్లిదండ్రులను వృద్ధాప్యంలో సక్రమంగా తీసుకోవాలని కోరారు. ఈ విద్యాలయంలో చదివిన ప్రతీ విద్యార్థి నేటి సాంస్కృతిక సంప్రదాయాలపై దృష్టిసారించే విధంగా ఈ పాఠశాల అందించడం సమాజంలో ఒక మంచి వ్యక్తిగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో విద్యాలయ వ్యవస్థాపకులు సరిసా లీలాకుమారి, కరస్పాండెంట్ బీవీ ప్రసాదు, బి.సుగుణ, పమ్మి, పాఠశాల అధ్యాపకులు, పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు అభినందన


విద్యార్థులు బహుమతులు అందిస్తున్న జగదీష్

కశింకోట, న్యూస్‌లీడర్: మండల కేంద్రం కశింకోట శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూలులో శ్రీవివేకానంద 155వ జయంతి వేడుకలు శుక్ర, శనివారాలు రెండు రోజులు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన స్కూల్ కరస్పాండెంట్ మళ్ల జగదీష్ మాట్లాడుతూ శ్రీస్వామి వివేకానందుని జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సోయిల్ సైంటిస్ట్ డాక్టర్ కె.రామలింగస్వామి ప్రత్యేక అతిథిగా విచ్చేసి స్వామి వివేకానందుని గురించి వివరించారు. కార్యక్రమంలో న్యూట్రిషినిస్టులు డాక్టర్ వి.రాజశేఖర్, ఎం.అరుణకుమార్‌లు పౌష్టికాహారంపై విద్యార్థులకు వివరించారు. సభలో మెరిట్ విద్యార్థులను నగదు, జ్ఞాపికలతో సత్కరించారు. ముగ్గులు పోటీలు, పతంగుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ వి.తిరుపతిరావు, మళ్ల శైలజ, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

మాడుగుల, న్యూస్‌లీడర్:
మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ సతీమణి కొణతాల పద్మావతి జ్ఞాపకార్థం శనివారం ఉదయం కేజేపురం, తాడి వలస, రావిపాలెం, గొప్పూరు గ్రామాలలో ఎంపీటీసీ రాపేటి నారాయణమ్మ, రాపేటి గోవింద, అడపా నర్సింహమూర్తి ఆధ్వర్యంలో సుమారు వంద మంది నిరుపేద మహిళలకు కొణతాల పద్మావతి జ్ఞాపకార్థం చీరలు పంపిణీ చేశారు. శంకరం, కృష్ణంపాలెం, బొడ్డరేవు గిరిజన ప్రాంతాలలో చీరలు పంపిణీ చేస్తున్నామని రాపేటి గోవింద తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.చెల్లంనాయుడు, జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.





పేదలకు దుప్పట్లు పంపిణీ

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని రోటరీ క్లబ్ శుక్రవారం రాత్రి బస్టాండ్, రైల్వేస్టేషన్, వివిధ ప్రాంతాలలో వసతిలేక పడుకునే పేదవారికి రోటరీ క్లబ్ తరుపున దుప్పట్లు కప్పడం జరిగింది. కార్య క్రమంలో కె.సతీష్ సౌజన్యంతో రోటరీ అధ్యక్షులు బుద్ధ రమణాజీ, కామేశ్వరరావు, కార్తీక్ పాల్గొన్నారు.

యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలి


వివేకానందకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
నేటి యువతీ, యువకులు వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. స్థానిక వివేకానంద ట్రస్టు హాలులో ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కె.విష్ణుమూర్తి, డాక్టర్ కె.సత్యవతిల ఆధ్వర్యంలో వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వివేకానందుని చిత్రపటానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. విద్యార్థులకు ముగ్గులు, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్టు అధ్యక్షురాలు డాక్టర్ కె.సత్యవతి అధ్యక్షత వహించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు యర్ర చక్రవర్తి, రెడ్డి నారాయణలను శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర పద్య కవిత సదస్సు రాష్ట్ర అధ్యక్షులు కె.కోటారావు, విశ్రాంత ఎస్ఐ ఎస్.గోపాల రావు, వాకర్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ డీడీ నాయుడు, విశ్రాంత అధ్యాపకులు ఎస్.నూకరాజు, రామఅప్పారావు, కర్రి బెనర్జీ, వయోవృద్ధుల సంఘం గౌరవాధ్యక్షులు కొణతాల రమణఅప్పారావు, ప్రధానోపాధ్యాయులు ఆళ్ల ఓంరాం తదితరులు పాల్గొన్నారు.


పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

14న సంక్రాంతి సంబరాలు


మాట్లాడుతున్న సావిత్రి

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్:
ప్రభుత్వ ఆదేశాల మేరకు 14వ ఆదివారం మండలంలోని అన్ని పంచాయతీల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కొణతాల వెంకటసావిత్రి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాల యంవద్దకూడా ఈ సంబరాలు నిర్వహిస్తున్నామని ఈ సంక్రాంతి సంబరాల్లో అందరూ పాల్గొనాలని సావిత్రి కోరారు. సీఎం చంద్రబాబు తెలుగు సాంప్రదాయాలను, సంస్కృతిని పెంపొందించేందుకు ప్రతీ ఏటా ఈ సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికా రులు పాల్గొని విజయవంతం చేయాలని సావిత్రి కోరారు.

అధికారులతో ఎమ్మెల్యే పంచకర్ల సమీక్ష


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల

మునగపాక, న్యూస్‌లీడర్:
ఎలమంచిలి నియోజకవర్గంలోని నాలుగు మండలాల అధికారులతో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. విశాఖపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షలో నాలుగు మండలాల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అధికారులు, తహసీల్దార్లు, ఎలమంచిలి మున్సి పల్ కమిషనర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదవ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో వచ్చి ఆర్థిక, ఆర్థికేతర, సామాజిక పరంగా వచ్చిన దరఖాస్తుల ప్రగతి గూర్చి, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతిగూర్చి, సహజ వనరుల అభివృద్ధి గూర్చి అధికారులతో చర్చించారు.

టీడీపీ పాలనలో ఆకాశాన్నింటిన ధరలు


మాట్లాడుతున్న జానకీరామరాజు

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
పట్టణంలోని పూడిమడకరోడ్డులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ పట్టణశాఖ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు మాట్లాడుతూ జన్మభూమి సభలు టీడీపీ ప్రచార సభలుగా తయారయ్యాయని అన్నారు. జన్మభూమి సభల్లో ఫిర్యాదుల తీసుకోవడం తప్ప వాటి పరిష్కారానికి మార్గం చూపడం లేదన్నారు. గత ఏడాది దరఖాస్తులకు నేటికీ మోక్షం కలగలేద న్నారు. టీడీపీ పాలనలో ఇసుక, సిమెంట్, ఇనుము ధరలు పెరిగి పోవడంతో సామాన్య ప్రజలు ఇల్లు కట్టు కోలేని పరిస్థితి నెలకొందన్నారు. తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీకి రుణం కోసం ప్రభుత్వం ఎన్‌సీడీసీకి హామీ ఇవ్వకపోవడం విచారకరమన్నారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణ అప్పారావు, అధికార ప్రతినిధులు ఆళ్ల నాగేశ్వరరావు, ఒమ్మి రాము యాదవ్, కుండల రామకృష్ణ, గైపూరి రాజు, మామిడి నూకరాజు, మట్టా కుమార్, కూండ్రపు సత్యనారాయణ పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు ప్రారంభం


పతాంగుల పోటీలను ప్రారంభిస్తున్న రత్నాకర్

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
స్వామి వివేకానందుని జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ యువజనోత్సవాన్ని పట్టణంలోని దాడి ఇంజనీరింగు, సాంకేతిక విద్యాలయంలో సంక్రాంతి సంబరాలు ముందుగానే ప్రారంభమయ్యాయి. ఈ సంబరాలలో భాగంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు, పాట్ పెయింటింగ్ పోటీలు, జాతి నిర్మాణంలో యువత పాత్ర అన్న అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు సాంప్రదాయ దుస్తుల అలంకరణలో ఈ వేడుకలకు వన్నె తెచ్చారు. కార్యక్రమం బైట్ కల్చరల్ క్లబ్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగింది. కళాశాల క్రీడా మైదానంలో విద్యార్థులకు రంగురంగుల గాలి పటాలను ఆనందోత్సవాల నడుమ కేరింతలతో ఎగురవేశారు. భారతీయ సాంప్రదాయం ఉట్టిపడేలా యువతీ యువకులు భోగి మంటలను వేసి సంక్రాంతి సంబరాలను ఘనంగా ప్రారంభించారు. భోగిమంటలు చుట్టూ విద్యార్థిని, విద్యార్థులు సంక్రాంతి పాటలకు హరిదాసుతో జత కలిసి చేసిన డ్యాన్సులు అక్కడి ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి సెక్రటరీ, కరస్పాండెంట్ దాడి రత్నాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశిస్తూ సాంప్రదాయాల్ని మరచిపోకుండా ప్రతీ ఒక్కరూ ప్రతీ ఏడాది సంక్రాంతి సంబరాలను కుటుంబ సమేతంగా జరుపుకోవాలని కోరారు. దేశ విదేశాలలో స్థిరపడిన పలువురు ప్రతీ ఏడాది ఈ సంక్రాంతి పండు గకు తమ స్వస్థలాలకు చేరుకొని ఈ పండగను చేసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ ప్రభాకరరావు మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతీ ఏటా సంక్రాంతి సంబరాల ను జరుపుకోవడం ఆనవాయితీ అని తెలుపుతూ విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీన్ అడ్మిన్ డాక్టర్ కె.రామారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ ఈశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ పీవీ మురళీ, డీఎల్‌సీసీ కన్వీనర్ డి.ఎల్. మైత్రి, వివిధ విభాగా ధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది హాజరయ్యారు.

దాడి వీరునాయుడు కళాశాలలో...
పట్టణంలోని దాడి వీరునాయుడు కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అత్యంత అట్టహాసంగా జరిగాయి. కార్యక్రమంలో భోగిమంటలు, రంగోలి, పతంగుల పోటీలు, తెలుగుతనం ఉట్టిపడేలా సంక్రాంతి వెలుగులతో అమ్మాయిలు చేసిన తెలుగమ్మాయి కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలతో విద్యార్థినులు వేసిన రంగవల్లికలలో సాంప్రదాయాలు ప్రతిబింబించేలా వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోరిబిల్లి రమేష్ మాట్లాడుతూ నేటి సమాజంలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా మన సంస్కృతిని గుర్తుచేసుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.దయామాధురి, ఎన్.నరసింహామూర్తి, జె.ఉష ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


భోగి మంటలు వేస్తున్న దృశ్యం

ఆస్క్ ఇంజనీరింగ్ కాలేజీలో..
పట్టణంలోని ఆస్క్ ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో సంస్కృతి, సాంప్రదాయాలు ప్రాధాన్యతపై ఆస్క్ ఇంజనీరింగ్ కాలేజీనందు విద్యార్థులు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. దీనిలో ప్రధానంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలతో హాజరయ్యారు. క్యాట్‌వాక్, హాస్యప్రదర్శనలు, భోగిమంటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వసంత రాజేంద్రప్రసాద్ పోటీలు నిర్వహించిన బహుమతులు అందజేశారు. వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శి కొణతాల లక్ష్మీనారాయణ, తమ్మన రఘుబాబు, కాలేజీ కరస్పాండెంట్ కొణతాల బాలసుబ్రహ్మణ్యం, కొణతాల శ్రీనివాసరావు, పీఆర్‌వో బొడ్డేడ సతీష్, మళ్ల రాజు, గ్రంథి రమేష్‌గుప్త తదితరులు పాల్గొన్నారు. వివేకానంద విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు.

ప్రయాణికులు భయపడవద్దు

ఎస్ఐ మధుసూధనరావు



కశింకోట, న్యూస్‌లీడర్: పండగ సందర్భంగా సొంత గ్రామాలకు వెళుతున్న వారు ఎవరైన ఉంటే తమ విలువైన వస్తువులను భద్రత పరచుకొని మేము ఇచ్చే ఫోన్ నంబర్లు 9440796088, 08924-220799 నంబర్లకు ఫోన్‌చేసి తెలియజేస్తే మీ ఇంటిపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఎస్ఐ మధుసూధనరావు తెలిపారు. ఎల్‌హెచ్ఎంఎస్ మీ ఇంటిని కాపాడుతుందన్నారు. కెమెరా సహకారంతో మీ ఇంటిపై కెమెరాలను అమర్చడం జరుగుతుందన్నారు. ముందుగా మాకు సమాచారం ఇచ్చి ఏపీ పోలీసు యాప్ ద్వారా సౌకర్యాలు పొందాలని ఎస్ఐ మధుసూదనరావు.



మొరాయించిన ఏటీఎంలు

ఖాతాదారులకు అందని నగదు



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: మండల కేంద్రం అచ్యుతాపురంలో వరుసగా నాలుగు రోజుల నుంచి ఏటీఎంలు మొరాయించాయి. ఏటీఎం కేంద్రాలకు వెళ్లిన ప్రజలు ఏటీఎంలలో డబ్బులులేక ఇబ్బందులు పడుతున్నారు. సంక్రాంతి కావడంతో వస్త్రాలు కొనుగోలు చేసుకోవడం నానా ఇబ్బందులు పడుతున్నారు. ఏటీఎం మొరాయించడం వలన ప్రభుత్వాలు కూడా పట్టించుకోవడంలేదు. కెనరా బ్యాంకు, ఐసీఐసీఐ ఏటీఎంలు, ఐవోబీ ఏటీఎం, యూనియన్ బ్యాంకు ఏటీఎంలు పనిచేయకపోవడం ప్రజలు నిరాశతో వెనుదిరుగుతున్నారు. సంక్రాంతికి కొత్త వస్త్రాలు కొనుగోలు చేయడానికి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంక్రాంతి పండగ సంతోషంగా ఉండవలసిన ప్రజలు తీసుకోవడానికి డబ్బులులేక ఇబ్బందులు పడుతున్నారు. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడం వలన విత్‌డ్రాలు చేసుకోవడానికి వీలుకాలేదు. ఇకనైనా బ్యాంకు సిబ్బంది ఇటువంటి సమస్యలు ఎదురుకాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

శ్రీగౌరీ క్రికెట్ క్లబ్ క్రికెట్ పోటీలు


క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్న దృశ్యం

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
శ్రీగౌరీ క్రికెట్ క్లబ్ 31వ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో శనివారం క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ క్రికెట్ పోటీలను శనివారం శ్రీగౌరీపరమేశ్వరి ఉత్సవ కమిటీ ఛైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, కాండ్రేగుల నాయుడు, కాండ్రేగుల శంకరరావు ప్రారంభించారు. క్రీడాకారులు నాలుగు టీమ్‌లుగా కొహ్లి కింగ్స్, సచిన్ స్టార్స్, రోహిత్ రాకెట్స్, దోనీ డెవిల్స్‌గా ఈ పోటీలలో పాల్గొంటున్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు శనివారం సాయంత్రం అందజేయబడునని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కొణతాల గంగాధర్, కోరిబిల్లి రమేష్, కొణతాల మురళి, కొణతాల పూర్ణ చంద్రరావు, కేఎం నాయుడు, కళ్యాణ్‌రామ్, కేహెచ్‌వీ ప్రసాద్, కొణతాల శ్రీనివాసరావు, కేఎస్‌వీ సత్యనారాయణ పాల్గొన్నారు.

14న మకరజ్యోతి వేడుకలు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: గవరపాలెం శ్రీ గౌరీ సేవా సంఘం, శ్రీ గౌరీ పంచాయతన దేవాలయం నందు వెలసిన శ్రీ అయ్యప్పస్వామి మకర జ్యోతి దర్శనం వేడుకలు 14వ తేదీ ఆదివారం ఉదయం 5 గంటల నుంచి అయ్యప్పస్వామి మూలవిరాట్‌కు దేవస్థానం అర్చకులచే అభిషేకములు జరుగును. మధ్యాహ్నం 1 గంట నుంచి ఈ ఏడాది భక్తులు ఇచ్చిన విరాళాలతో ప్రత్యేకంగా తయారుచేయించిన వెండిపెట్టితో స్వామివారి ఆభరణాలు ఊరేగింపు పలు సాంస్కృతిక, మేళతాళాలతో నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే సాయంత్రం 6 గంటలకు మకరజ్యోతి దర్శనం, స్వామివారి వెండి ఊయలలో ఊంజల్‌సేవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున భక్తులు విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ సత్యనారాయణలు తెలియజేశారు.

సత్యసాయి మందిరంలో వివేకానంద జయంతి

అనకాపల్లి, న్యూస్‌లీడర్: స్థానిక గవరపాలెం పార్కు సెంటర్‌వద్దగల శ్రీ సత్యసాయిబాబా మందిరంవద్ద గ్రామీణ వయోవృద్ధుల ప్రజా సంక్షేమ సంఘం, నోబుల్ ట్రస్టువారు, సాయి వాకర్స్ క్లబ్‌వారు, గ్యాస్ వినియోగదారుల సంక్షేమ సంఘంవారు వివేకానందస్వామి 155వ జయంతి వేడుకలు నిర్వహించారు. వివేకానంద చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అలాగే వృద్ధులకు స్వీట్లు, బిస్కట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల అప్పారావు(కెప్టెన్), పి.కృష్ణ పరమాత్మ, కొణతాల రమణఅప్పారావు, కె.శ్రీరామమూర్తి, కె.రామారావు, పి.ప్రవీణ్‌కుమార్, కె.నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

15న మునగపాకలో ఎడ్లబండి పోటీలు

మునగపాక, న్యూస్‌లీడర్: ఈ నెల 15వ తేదీన మునగపాకలో జిల్లాస్థాయి ఎడ్లబండ్ల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు దాడి అప్పలనాయుడు, కోరుకొండ ప్రసాద్‌లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందినవారికి ప్రథమ బహుమతికింద 10వేలు, ద్వితీయ బహుమతిగా 8వేలు, తృతీయ బహుమతిగా 6వేలు, చతుర్థ బహుమతిగా 4వేలు రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

15న జిల్లాస్థాయి గుర్రాల ప్రదర్శన... సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 15వ తేదీ సోమవారం జనతా గ్యారేజి, సుందరపు సేన ఆధ్వర్యంలో మునగపాకలో జిల్లాస్థాయి గుర్రాల ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు సుందరపు సేన కన్వీనర్ కోరుకొండ ప్రసాద్ తెలిపారు.

ఖాతాదారులకు ఇండియన్ బ్యాంకు రుణాలు


కేకు కట్ చేస్తున్న బీఎం నర్సింహులు


మాడుగుల, న్యూస్‌లీడర్:
ఖాతాదారులకు అన్ని రకాలుగా రుణాలందించే విధంగా ఇండియన్ బ్యాంకు కృషి చేస్తున్నదని బ్యాంకు మేనేజర్ జి.నర్సింహులు అన్నారు. శుక్రవారం సాయంత్రం పొంగలిపాక ఎంపీటీసీ ఉందూరి దేముడు, ఎంపీపీ ఓంద్రు గంగమ్మ కృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు మజ్జి రామారావు, కింతలి సర్పంచ్ మైచర్ల సన్యాసిరావు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 80కోట్ల రూపాయలు వ్యాపార లావాదేవీలు జరిపించామని చెప్పారు. గతంలో 56కోట్లు మాత్రమే లావాదేవీలు జరిగాయని, ప్రస్తుతం 80కోట్లు రూపాయలు లావాదేవీలు సాధించామని చెప్పారు. బ్యాంకుకు మొండి బకాయిలు ఒక కోటి 60లక్షల రూపాయలు రావలసి ఉండగా తమ సిబ్బంది సహకారంతో 88లక్షలు వసూలు చేశామని, ఇంకా 72లక్షల రూపాయలు మొండి బకాయిలున్నాయని చెప్పారు. ఎంపీటీసీ ఉందూరు దేముడు మాట్లాడుతూ ఇండియన్ బ్యాంకు సిబ్బంది పనితీరు బాగుందని, దాని కారణంగా బ్యాంకు అభివృద్ధి సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీటీసీ ఉందూరు దేముడు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి అందరికి పంచారు. అనంతరం సిబ్బందికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తాళ పురెడ్డి రాజారామ్, దామంతుల జయరామ్, మరువాడ ఈశ్వరరావు, రేఖా వెంకటరమణ, బ్యాంకు ఏబీఎం ఎ.సత్యనారాయణ, ఆర్డీవో కిరణ్, పీవో భరత్ పాల్గొన్నారు.

కోడి పందేలు, గుళ్లు ఆటలాడితే కఠిన చర్యలు


ఎస్ఐ రాజాన ధనుంజయ్

మాడుగుల, న్యూస్‌లీడర్:
సంక్రాంతి పండగ సందర్భంగా కోడి పందాలు, గుళ్లు ఆటలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మాడుగుల ఎస్ఐ రాజాన ధనుంజయ్ హెచ్చరించారు. శనివారం ఉదయం ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపి కోరి ప్రమాదాలకు గురి కావద్దని అన్నారు. అలాగే సెల్‌ఫోనులో మాట్లాడుతూ బైకు మీద ప్రయాణాలు చేయవద్దని అన్నారు. ఈ మధ్య ముకుందపురంలో జరిగిన దొంగతనానికి సంబంధించి విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లో అనేక దొంగతనాలు చేసిన గజ్జ దొంగ గణేష్‌ను పట్టుకున్నామని, అతని దగ్గర నుంచి ఐదు తులాల బంగారాన్ని, రెండు లక్షల విలువ గల మోటారు బైకును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. పండగల్లో బయట ప్రాంతాలకు వెళ్లే పోలీసుస్టేషన్‌కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

చంద్రన్న బీమా నిరుపేదలకు వరం


చంద్రన్న భీమా నగదు అందిస్తున్న దృశ్యం

మాడుగుల, న్యూస్‌లీడర్:
మండలంలో వమ్మలి, ఎం.కృష్ణాపురం గ్రామాలలో ఇటీవల మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం అందించిన చంద్రన్న భీమాను సర్పంచ్ సందారపు యశోధ, సన్యాసిరావు అందించారు. ఎం.కృష్ణాపురం గ్రామంలో ఇటీవల ప్రమాదానికి గురై చనిపోయిన కొల్లి వరహాలమ్మ కుటుంబానికి ఐదువేలు అందించి మిగతా నాలుగు లక్షల 95వేల రూపాయలను బ్యాంకులో జమ చేస్తామని చెప్పారు. అలాగే వమ్మలి గ్రామంలో చనిపోయిన సుంకరి చిలుకమ్మ కుటుంబానికి ఐదువేలు అందించి మిగతా లక్షా 95వేల రూపాయలను బ్యాంకులో జమ చేస్తామని చెప్పారు. నిరుపేద కుటుంబాలకు చంద్రన్న భీమా అండగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని సందారపు సన్యాసిరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మొల్లి కొండలరావు, భీమామిత్ర కె.నాగమణి, వెలుగు సీసీ రామలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీ గణపతి హోమం


హోమం నిర్వహిస్తున్న పండితులు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: మండలంలోని సత్యనారాయణపురం శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శనివారం శ్రీలక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. ధనుర్మాసం పూర్తయిన సందర్భంగా ఈ హోమం నిర్వహించారు. అనంతరం భారీగా అన్నసమారాధన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక కార్యదర్శి బోయిన నాగేశ్వరరావు, ముఖ్య సలహాదారుడు దుడ్డు శ్రీనివాసరావు, ఆలయ ఛైర్మన్ మేడిశెట్టి సత్తిబాబు, సకురు చంద్రం, ఎం.నారాయణరావు, కోరుకొండ శివ, ఆర్.రామచంద్రరావు, మళ్ల భోగలింగం, కేఎస్ నాయుడు, యర్ల త్రినాథ్, గొన్నాబత్తుల త్రినాథ్, గొన్నాబత్తుల వెంకటరమణ, లక్కరాజు అప్పారావు, దూలం వెంకటరావు, రాజగిరి త్రిమూర్తి, జి.తాతారావు, బోయిన విజయలక్ష్మి, బోయిన గీత, భక్తులు పాల్గొన్నారు.